# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ మంగళవారం, 19 - ఆగస్టు - 2025 సంపుటి : 16 సంచిక : 20 పేజీలు 08 వెల : 6/-




## 'ఓటు చోరీ'పై పోరాటం సాగిస్తాం

### 'ఒక వ్యక్తి.. ఒక ఓటు'ను కాపాడతాం: రాహుల్ గాంధీ

గయా జీ: బిహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక విస్తృత సవరణ (ఎస్ఐఆర్) అనేది ఓట్లను దొంగిలించేందుకు వాడుతున్న ఆయుధమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీని అడ్డుకొని 'ఒక వ్యక్తి.. ఒక ఓటు'ను పరిరక్షించేందుకు తమ పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. ఈ మేరకు గత లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసి.. ప్రస్తుత ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటుహక్కును కోల్పోయిన పలువురితో తాను మాట్లాడిన వీడియోను రాహుల్ తన వాట్సాప్ చానల్‌లో పోస్ట్ చేశారు. బిహార్‌లోని ససారాం నుంచి చేపట్టిన ఓటరు అధికార యాత్ర ప్రారంభం సందర్భంగా వారితో రాహుల్ మాట్లాడారు. దేశంలో ఓటు చోరీ జరుగుతోందని చెప్పడానికి వీడియోలో తన పక్కన నిలబడ్డవారే సజీవ సాక్ష్యమన్నారు. వారంతా 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటుహక్కును వినియోగించుకున్నారని, కానీ.. అసెంబ్లీ ఎన్నికలు వచ్చేసరికి వారి గుర్తింపు, ఉనికి కూడా లేకుండా భారత ప్రజాస్వామ్యం నుంచే తొలగింపునకు గురయ్యాయని తెలిపారు. వారి పేర్లను రాహుల్ వెల్లడించారు. వారిలో మాజీ సైనికుడు, రైతు అయిన రాజ్‌మోహన్ సింగ్(70) కూడా ఉన్నారని తెలిపారు. ఓట్ల తొలగింపులో ఈసీ మాజీ సైనికులను వారు వదిలిపెట్టలేదని మండిపడ్డారు. అనంతరం ఔరంగాబాద్‌లో మరికొందరు బాధితులను కలుసుకున్న వీడియోను రాహుల్‌గాంధీ పోస్ట్ చేశారు. "గత నాలుగైదు ఎన్నికల్లో ఓటు వేసినవారి ఓటుహక్కును కూడా దొంగిలించారు. కారణం అడిగితే.. పైనుంచి ఆదేశాలు ఉన్నాయని చెబుతున్నారు" అని రాహుల్ తెలిపారు. ఏదో ఒకరోజు ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని, ఓటు చోరీకి పాల్పడ్డందుకు సీఈసీపై, ఇద్దరు ఎన్నికల కమిషనర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈసీ నేరాన్ని బయట పెట్టిన తనను అఫిడవిట్ అడుగుతున్నారని, కానీ.. దేశం మొత్తం వారినే అఫిడవిట్ అడిగే పరిస్థితి వస్తుందని అన్నారు. తమకు కొద్దిగా సమయమిస్తే.. ప్రతి అసెంబ్లీ స్థానం, లోక్‌సభ స్థానంలో ఓట్ల చోరీని బయటపెడతామని చెప్పారు. కాగా, ఓట్లు తొలగించామంటూ రాహుల్‌వీడియోలో పేర్కొన్న వక్తుల వివరాలను తమకు అందజేయాలని ఈసీ కోరింది.

## కేసీఆర్ చేసిన చట్టం

# బీసీలకు శాపం

- బహుజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది కిషన్‌రెడ్డి, మోడీనే..
- మత ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగంలోనే లేవు
- సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- ట్యాంక్‌బండ్‌పై విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన



టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

దేశంలో ఓట్ల దొంగలు పడ్డారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. బీజేపీ నేతలు దొంగ ఓట్లతో కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారనీ, తెలంగాణలో కూడా ఈ తరహా కుట్రలకు తెరలేపారని చెప్పారు. మహారాష్ట్రలో ఎన్నికల కమిషన్ నాలుగు నెలల్లో కోటి ఓట్లను నమోదు చేసిందని గుర్తు చేశారు. ఈ రకంగా అంబేద్కర్ పుట్టిన గడ్డ మీద రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. దొంగ ఓట్లతోనే మహారాష్ట్రలో బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఓట్ల చోరీ దేశం నలుమూలలా జరుగుతోందనీ, బీహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించారని గుర్తు చేశారు. బతికున్న వారిని చనిపోయినట్టుగా చూపారని తెలిపారు. ఈ కుట్రను రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పారు. తప్పు చేసిన వారిని వదిలేసి తప్పును ప్రశ్నించిన రాహుల్ గాంధీని ఎన్నికల కమిషన్ అఫిడవిట్ అడగటమేంటని ప్రశ్నించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఆయన విగ్రహ ఏర్పాటుకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం రవీంద్రభారతిలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. ఓటు హక్కును దొంగిలించిన వారిని శిక్షించాలంటూ రాహుల్ గాంధీ పాదయాత్ర చేస్తున్నారనీ, త్వరలో తాను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆ పాదయాత్రలో పాల్గొని మద్దతిస్తామని తెలిపారు. అందరం కలిసికట్టుగా ఓట్ చోరీ కుట్రదారుల భరతం పట్టాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడం తమ బాధ్యతనీ, ఆ క్రమంలో సమస్య వచ్చినప్పుడు పోరాడేందుకు బహుజనులు నైతిక మద్దతునివ్వాలని విజ్ఞప్తి చేశారు. విద్య ఒక్కటే బహుజనుల తలరాతలు మారుస్తుందని రేవంత్ చెప్పారు. నాణ్యమైన చదువు, ఉద్యోగాలు ఇచ్చే బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. బహుజనులంతా ఉన్నత చదువులు చదివి రాజ్యాధికారం సాధించాలనీ, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మహనీయుల విగ్రహాలనేవి వర్ధంతులు, జయంతుల కోసం కాదనీ, అవి వారి స్ఫూర్తిని మనలో రగిలించేందుకేనని చెప్పారు. అందుకే రాష్ట్రానికి గుండెకాయ లాంటి సచివాలయం సమీపంలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ప్రధాని నరేంద్రమోడీనేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బహుజనుల సామ్రాజ్యాన్ని స్థాపించిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మైనింగ్ పేరుతో ఖిలాషాపూర్ కోట చరిత్రను కాలగర్భంలో కలిపేందుకు కుట్రలు పన్నిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడే కోటపైకి వెళ్లి దాన్ని కాపాడి చారిత్రక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చామని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపంగా మారిందన్నారు. దాన్ని సవరిస్తూ చేసిన ఆర్డినెన్స్‌ను గవర్నర్‌కు పంపితే ఆయన రాష్ట్రపతికి పంపారని తెలిపారు. ఐదు నెలలు గడిచినా బిల్లులను ఆమోదించకపోవడంతో బహుజనుల కోసం ఢిల్లీలో ధర్నా సైతం చేశామని గుర్తు చేశారు. బహుజనుల కోసం తాము చేసిన ధర్నాకు బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ఎందుకు రాలేదంటూ సీఎం నిలదీశారు. మత ప్రాతిపదికన రిజర్వేషన్లు రాజ్యాంగంలోనే లేవని గుర్తు చేశారు. అబద్ధాలతో బహుజనులకు అన్యాయం చేయాలని ఎందుకు చూస్తున్నారని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గుజరాత్, ఉత్తరప్రదేశ్‌లో బీసీల్లోని ముస్లింలకు రిజర్వేషన్లు తొలగించగలరా? అంటూ ప్రధాని మోడీకి సవాల్ విసిరారు. 56 ఏండ్లుగా ఇవి అమలవుతున్నాయనీ, ఇప్పుడు మతం ముసుగులో బహుజనుల రిజర్వేషన్లను బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను తీర్చిదిద్దే నాయకత్వాన్ని గాంధీ కుటుంబం

మిగతా 8లో..

# రథయాత్రలో విషాదం

- కృష్ణాష్టమి సందర్భంగా చేపట్టిన యాత్రలో ఇనుప రథానికి తగిలిన కరెంటు వైరు
- ఐదుగురి మృతి.. నలుగురికి గాయాలు
- హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఘటన
- క్షతగాత్రుల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గన్‌మన్
- మృతుల కుటుంబాలకు మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ.. 5 లక్షల చొప్పున పరిహారం
- బాధ్యులపై చర్యలుంటాయని హెచ్చరిక
- దుర్ఘటనపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి





టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

భక్తజనం భజనలు, నృత్యాలు, జయజయధ్వానాల మధ్య ఆనందపారవశ్యంతో సాగుతున్న ఆ రథయాత్ర చివరికి తీవ్ర విషాదంగా ముగిసింది. రథాన్ని లాగుతున్న భక్తులు విసిరివేసినట్లుగా ఎగిరి దూరంగా పడ్డారు. వారిలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. ఫలితంగా అప్పటిదాకా ఉన్న గొప్ప ఆధ్యాత్మిక వాతావరణం కాస్తా ఆప్తులను కోల్పోయినవారి రోదనలతో తీవ్ర విషాదకరంగా మారిపోయింది. ఘోర విద్యుదాఘాతం మిగిల్చిన దారుణం ఇది!! రామాంతపూర్ గోకుల్‌నగర్‌లో ఆదివారం జరిగిన కృష్ణాష్టమి వేడుకల్లో సంభవించింది. యాదవ సంఘం తరఫున శ్రీకృష్ణుడి రథయాత్ర నిర్వహిస్తుండగా పైన 11కేవీ హైటెన్షన్ విద్యుత్తు వైరు నుంచి ఇనుప రథానికి విద్యుత్తు ప్రసరణ జరిగింది. ఫలితంగా రథాన్ని లాగుతున్న భక్తులు తీవ్ర విద్యుదాఘాతానికి గురయ్యారు. హైటెన్షన్ వైర్ల మధ్య నిరుపయోగంగా ఉన్న ఓ కేబుల్ వైరు ముక్క ఘోర ప్రమాదానికి కారణమైంది! ఉప్పల్ పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. కురుస్తున్న వర్షాన్ని లెక్క చేయకుండా గోకుల్‌నగర్ నుంచి రాత్రి 8:30 నుంచి 9 మధ్య భక్తులు ఉత్సాహంగా రథయాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఆర్టీసీ కాలనీ, పాత రామాంతపూర్, ఎండోమెంట్ కాలనీల మీదుగా సాగుతూ అర్ధరాత్రి 12:30 గంటలకు తిరిగి గోకుల్‌నగర్‌లోని యాదవసంఘం భవన సమీపంలోకి చేరుకుంది. మరో 100 మీటర్ల దూరం వెళితే యాత్ర ముగిసేదే! అయితే ఆ రథాన్ని లాగుతున్న వాహనం మొరాయించింది. ఫలితంగా రథం ముందుకు కదలకపోవడంతో కొందరు యువకులు ఆ వాహనాన్ని పక్కకు తీసి.. చేతులతోనే రథాన్ని లాగేందుకు సిద్ధమయ్యారు. నిర్వాహకుడు రవీందర్ యాదవ్, సంఘం చైర్మన్ కుమారుడు కృష్ణ యాదవ్‌తో పాటు సురేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డి, ఎంపీ కిషన్ రెడ్డి గన్‌మన్ శ్రీనివాస్, వాహనంతో వచ్చిన గణేశ్, డెకరేషన్ బాయ్ మహేశ్ రథాన్ని లాగారు.

మిగతా 8లో..

# రాష్ట్ర కాంగ్రెస్ అసమర్థపాలన



### నిర్లక్ష్యం వీడకుంటే మరిన్ని పరిశ్రమలు తరలిపోయే ప్రమాదం: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త – హైదరాబాద్ :

కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతతో తెలంగాణ నుంచి పరిశ్రమలు తరలిపోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి చేతకాని పాలనతో గుజరాత్‌కు రూ.2,800 కోట్ల 'కేన్స్' పెట్టుబడి గుజరాత్‌కు వెళ్లిపోయిందని ఆరోపించారు. దీంతో రేవంత్ సర్కార్ తెలంగాణ యువతకు చెందిన ప్రత్యక్షంగా 2 వేల ఉద్యోగాలకు గండి కొట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీకి ఏటీఎంలా రాష్ట్రాన్ని వాడుకుంటున్న కాంగ్రెస్ గత బీఆర్ఎస్ శ్రమను బూడిదలో పోసిన పన్నీరుగా మారుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. పరిశ్రమలు తరలిపోతున్నా సీఎం రేవంత్ రెడ్డిలో చలనం కనిపించడం లేదని కేటీఆర్ విమర్శంచారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ శ్రమతో కర్నాటకకు వెళ్లాల్సిన కేన్స్ పరిశ్రమను తెలంగాణకు రప్పించిందని తెలిపారు. ఆ పరిశ్రమకు 10 రోజుల్లోనే కొంగరకలాన్‌లో ఫాక్స్‌కాన్ పక్కనే భూములు కేటాయించినట్టు గుర్తుచేశారు. బీఆర్ఎస్ పారదర్శక పాలన, చిత్తశుద్ధితో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన ఆ సంస్థ కాంగ్రెస్ అవినీతి కారణంగానే రాష్ట్రం విడిచి వెళ్లిపోయిందని ఆయన ఆరోపించారు.

మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025


## రామకృష్ణాపురం రైల్వే బ్రిడ్జిపై కదలిక

### ఎంపీ వద్దిరాజు లేఖకు రైల్వే మంత్రి స్పందన

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




చింతకాని మండలం రామకృష్ణాపురం 107 రైలు క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణం పై కదలిక వచ్చింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు తెలిపారు. ఈ మేరకు ఎంపీ రవిచంద్ర ఆగస్టు 7వ తేదీన రైల్వే మంత్రికి రాసిన లేఖలో.. రామకృష్ణాపురం గ్రామ సమీపంలోని 107 లెవల్ క్రాసింగ్ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. తరచూ గేటు మూసి ఉంచడం వల్ల గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్.. ఎంపీ రవిచంద్ర కు తిరిగి లేఖ రాశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం 107 లెవల్ క్రాసింగ్ వద్ద ఆర్వోబీ నిర్మాణం కోరుతూ చేసిన వినతిపై సాధ్యాసాధ్యలను సంబంధించి సమగ్ర నివేదిక కోరుతూ రైల్వే ఉన్నతాధికారులు ఆదేశించడం జరిగిందని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆ లేఖలో బదులిచ్చారు. దీంతో రామకృష్ణాపురం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి.. బ్రిడ్జి నిర్మాణం దిశగా కృషి చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష్మీదేవి పేటలో జోరుగా

# గుడుంబా తయారీ విక్రయాలు

- వాడ వాడకు గుడుంబా విక్రయ కేంద్రాలు
- అనారోగ్యం బారిన పడి మృతి చెందుతున్న ప్రజలు
- పట్టించుకోని ములుగు ఎక్సైజ్ అధికారులు గుడుంబాస్థావరాన్ని ధ్వంసం చేసిన యువకులు
- ధ్వంసం చేసిన విషయం మా దృష్టికి వచ్చింది
- తయారీదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం
- వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :





ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గుడుంబా తయారీ, విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీనిని నియంత్రించాల్సిన ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామానికి చెందిన యువజన నాయకుడు బండ నితిన్ ఆధ్వర్యంలో యువకులు తయారీ కేంద్రాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. యువకులు 100కు సమాచారం ఇచ్చినట్టు తెలిపారు. గుడుంబా తయారీ విక్రయ కేంద్రాలు ఈ గ్రామంలో అధికంగా ఉండడంతో ప్రజలు గుడుంబాకు బానిసలై అనా రోగ్యం బారిన పడి మృతి చెందుతున్నారు. దీనితో వారి కుటుంబ సభ్యులు అనాథలవుతున్నారు. లక్ష్మీదేవి పేట గ్రామ పంచాయతీ పరిధిలో గల పూసేవేర్లపల్లి, ఎస్సీ కాలనీ, లం బాడి తండా, రాజేశ్వరావు పల్లి తదితర ఆవాస ప్రాంతాలలో గుడుంబా విక్రయాలను కుటీర పరిశ్రమగా చేసుకొని విక్రయాలు జోరుగా సాగిస్తున్నారు. గ్రామానికి చెందిన కొంత మంది విసిగి వేసారి గుడుంబా విక్రయ కేంద్రాల సమాచారాన్ని ఎక్సైజ్ పోలీసులకు ఇచ్చినప్పుడు వారు వచ్చి వారి ఇళ్లపై దాడి చేసి కేసులు నమోదు చేస్తున్నారు. తప్ప చిత్తశుద్ధితో గ్రామాన్ని మొత్తం గాలించి తయారీ కేంద్రాలను విక్రయ కేంద్రాలను గుర్తించకపోవడంతోనే ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా కొనసాగుతుంది. లంబాడి తండా కు చెందిన నందా దంపతులు గ్రామానికి చెందిన పూస వేర్లపల్లి గ్రామంలో ఎవరు లేని ఒక ఇల్లు అద్దెకు తీసుకొని ఆ ఇంట్లో ప్లాస్టిక్ డ్రమ్ములు, చక్కెర, బెల్లం, ఈస్ట్, పటిక అంబర్లు, గుట్కాలు కలిపి బెల్లం పానకం తయారు చేసి గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా తయారు చేస్తున్నారు. ప్రతిరోజు తయారుచేసిన గుడుంబాను ఉదయాన లక్ష్మీదేవి పేట గ్రామంలోని విక్రయ కేంద్రాలకు చుట్టుపక్కల గ్రామాల కు సైకిల్ పై పెట్టుకుని సరఫరా చేస్తారు. గత కొంతకాలంగా ఇది జరుగుతుండగా నిగా పెట్టిన యువకులు, సోమవారం రాత్రి సుమారు 8 గంటల ప్రాంతంలో గుడుంబా స్థావరంపై దాడి చేసి సుమారు 1000 లీటర్ల బెల్లం పానకాన్ని పార బోశారు. అందులో కలిపే ప్రాణాంతకమైన రసాయనాలను చక్కెర బెల్లం గుర్తించారు. ధ్వంసం చేసిన విషయం మా దృష్టికి వచ్చింది

### విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం

### వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు

లక్ష్మీదేవి పేటలో గుడుంబా తయారు కేంద్రంలో బెల్లం పానకం యువకులు ధ్వంసం చేసిన విషయం మా దృష్టికి వచ్చిందని, విచారణ జరిపి తయారీదారులపై తగిన చర్యలు తీసుకుంటామని వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు టైమ్స్ ఆఫ్ వార్తకు తెలిపారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా నాగులవంచలో ఉన్నటువంటి పాపన్న విగ్రహానికి పూలదండలు వేసి,కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దలు గౌడు కులస్తులు యువకులు పాల్గొన్నారు.

# నిరుపేదల హృదయంలో ఇందిరమ్మ గృహాల పంట

- ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇల్లు నిర్మించడమే లక్ష్యం
- మంకెన నాగేశ్వరరావు, దూసరి గోపాలరావు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



ప్రతి నిరుపేద హృదయంలో ఇంద్ర రాజ్యం ప్రవేశపెట్టిన ఇంద్రమ్మ గృహాల పంట ఎలుగులు నింపుతుందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి దూసర గోపాలరావు తెలిపారు. సోమవారం నేరడ గ్రామంలో పెరిక సంతోషం దోమకొండ హుస్సేన్‌ల లబ్ధిదారుల గృహాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు ప్రజా ప్రభుత్వంలో ఇల్లు నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఇది మొదటి విడతగా 21 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాలు గ్రామానికి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇంకా రెండో విడత మూడో విడతలో గ్రామంలో ఇల్లు లేని నిరుపేదలను లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వనం చిన్నప్ప కాంగ్రెస్ నాయ కులు వంకాయలపాటి మాధవరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు పెద్ద చిన్న గోవిందరావు, పార్టీ నాయకులు పెరిక నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్, దోమకొండ హుస్సేన్, శ్రీను, గోవిందు ,పంచాయతీ వర్కర్లు ఏర్పుల రవి తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ జాతర

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



పాతర్లపాడులో అంగరంగ వైభవంగా గ్రామంలోని ప్రజలందరూ సమిష్టిగా ముత్యాలమ్మ జాతర జరుపుకోవడం జరిగినది. కార్యక్రమంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విధుల నుండి అన్యాయంగా తొలగించారు

- కాళ్లు మొక్కిన కనికరించలేదు
- విచారణ జరిపి చర్యలు తీసుకొని న్యాయం చేయాలి
- జిల్లా అడిషనల్ కలెక్టర్కు వినతి పత్రం ఇచ్చిన బాధితుడు

టైమ్స్ ఆఫ్ వార్త - ములుగు జిల్లా ప్రతినిధి :



అనర్హులను విధుల్లోకి తీసుకొని అన్ని అర్హతలు ఉన్న తనను విధుల నుండి తొలగించడం అన్యాయమని నీటి పారుదల శాఖలో ఔట్సోర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న శివ మోహనకృష్ణ ములుగు అడిషనల్ కలెక్టర్కు ఇచ్చిన వినతిపత్రంలో ఆవేదన చెందారు. వినతి పత్రంలో అతడు పేర్కొన్న వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2015 వ సంవత్సరంలో పొరుగు సేవలు విభాగం నుండి ఇరిగేషన్ శాఖలో డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగంలో చేరాడు. నాటి నుండి నేటి వరకు ఎంతో క్రమశిక్షణతో పనిచేయడం జరిగింది. డిపార్ట్మెంట్ రీ ఆర్గనైజేషన్ ప్రక్రియలో భాగంగా మరిపెడ బంగ్లాకు మహబూబాబాద్ డివిజన్ మార్చడం జరిగింది. మరల తదుపరి ములుగు యూనిట్కు బదిలీ చేసినారు. అనుకోని విధంగా పొరుగు సేవలు విభాగం నుండి పనిచేస్తున్న తొమ్మిది మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లను ప్రభుత్వం ఆదేశానుసారం ఐదుగురిని మాత్రమే కొనసాగించేలా ఆదేశాలు వచ్చేయని తెలిపారు. నీటిపారుదల శాఖలో గత పది సంవత్సరాలు ఉద్యోగం చేస్తున్న అందరికంటే సీనియర్ను తనను విధులనుంచి చెప్పా పెట్టకుండా తొలగించినారని, ఆయన ఆవేదన చెందారు. తనను కాదని ఎలాంటి అర్హతలు అనుభవం లేని సీనియార్టీ లేని వ్యక్తులను విధుల్లోకి తీసుకున్నారనీ ఆరోపించారు. తనకు భార్య, పిల్లలు, వృద్ధ దంపతులు ఉన్నారని ఉద్యోగం నుండి తొలగించడంతో తన కుటుంబం రోడ్డున పడిందని ఆయన తెలిపారు. తనను విధుల్లోకి తీసుకోవాలని అధికారుల కాళ్ళ వేళ్ళ పడ్డప్పటికీ కనికరించలేదని శివ మోహన్ కృష్ణ ఆవేదన చెందారు. జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని తిరిగి విధుల్లో తీసుకోవాలని ఆయన అధికారులను వినతిపత్రంలో కోరారు. కాగా ఈ విషయంపై నీటిపారుదల శాఖ అధికారులను సంప్రదించగా నిబంధన మేరకే నియామకాలు చేపట్టామని, బాధితులు చేసిన ఆరోపణలు వాస్తవం లేదని స్పష్టం చేశారు.

## సంపత్ ఛాయా చిత్రానికి రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు..

### నేడు అవార్డు అందుకోనున్న సంపత్

టైమ్స్ ఆఫ్ వార్త ఖమ్మం



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఫోటోగ్రఫీ పోటీలు ఇటీవల నిర్వహించారు. ఈ ఛాయాచిత్ర పోటీల్లో రాష్ట్రం లోని పలు జిల్లాలకు చెందిన వేలాది మంది ఫోటోగ్రాఫర్లు పోటీలో పాల్గొన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ కు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఫోటోగ్రాఫర్ అవార్డు దక్కింది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రాజీవ్ యువ వికాసం, జనరల్.. విభాగాల్లో రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ గ్రీన్ పార్క్ హెూటల్ లో ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా 19న జరిగే కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ చక్కా ప్రియాంక చేతుల మీదుగా అవార్డు, నగదు పురస్కారాన్ని అందుకోనున్నారు. అవార్డు అందుకోవాల్సిందిగా సంపత్ కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆహ్వానం అందింది.

## మెడికల్ షాప్‌ను ఓపెనింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు

### నిరుద్యోగులు స్వయం శక్తితో ఎదగాలి

### ఇంచార్జి బడే నాగజ్యోతి, మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి.

టైమ్స్ ఆఫ్ వార్త, ములుగు జిల్లా ప్రతినిధి :



గోవిందరావుపేట మండలంలోని పస్రా గ్రామంలో బుర్రి శ్యాంబాబు నూతన మెడికల్ షాప్ ను బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి, మాజీ రెడ్ కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు స్వశక్తితో స్వయం ఉపాధి పథకాలను వెతుక్కుని ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్, ములుగు మండల అధ్యక్షుడు సాని కొమ్ము రమేష్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి వెలుశాల స్వరూప, అజ్మీర సురేష్, లకావత్ చందులాల్, వెంకన్న, అజీజ్ పాషా, బొల్లం శివ, ఈర్ల అజయ్, ఊట్ల మోహన్, హనుమంతరావు, సూరనేని రవీందర్రావు, చుంచు యాకూబ్, పసుల భద్రయ్య, గజ్జి ఎలందర్, ఇరుప విజయ, తాటికొండ శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి అగ్రి డిగ్రీకోర్సులకు కౌన్సెలింగ్

వ్యవసాయ యూనివర్సిటీ : వ్యవసాయ, అనుబంధ డిగ్రీకోర్సుల్లో ప్రవేశాలకు మంగళవారం నుంచి 23 వరకు రాజేంద్రనగర్ వర్సిటీ ఆడిటోరియంలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్టు రిజిస్ట్రార్ విద్యాసాగర్ ప్రకటనలో తెలిపారు. అగ్రి వర్సిటీతోపాటు పీవీ నర్సంహరావు, కొండాలక్ష్మణ్ ఉద్యాన వర్సిటీ పరిధిలోని వివిధ వ్యవసాయ కోర్సులకు తొలి దశ సంయుక్త కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వ్యవసాయ కూలీల పిల్లలకు తొలిసారిగా బీఎస్సీ(అగ్రికల్చరల్), బీటెక్(ఫుడ్ టెక్నాలజీ) సీట్లలో ప్రత్యేక కోటా 15% అమలుచేస్తున్నట్టు తెలిపారు. వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ www. pjtau. edu. inను సంప్రదించాలని సూచించారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతివేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని బోనకల్ గ్రామంలోని వైయస్ఆర్, నర్సింహ గౌడ్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్వాయి ఆశయ సాధన కోసం పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలిదుర్గా రావు గౌడ్ పిలుపునిచ్చారు. యువనేత బీపీ నాయక్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ రాబిన్ హుడ్ అని తన జీవిత మొత్తం సామాజిక న్యాయం, సమానత్వం కోసం పోరాడిన ధీరుడిగా తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని, చట్టాలు లేని సమయంలోనే సమానత్వం , హక్కుల కోసం పోరాడిన యోధుడు అని అన్నారు. దాదాపు 12,000 మందితో సైన్యం కూడగట్టి గెరిల్లా యుద్ధ వ్యూహాలతో జమీందార్లు, సుబేదార్లపై దాడులు చేసి, దోపిడీ సొమ్మును పేదలకు పంచాడు అని ఆయన జీవితం అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదా నాయక్, గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి, కోశాధికారి గాలి రాము గౌడ్, టీడీపీ నాయకులు నందమూరి సత్యనారాయణ, గౌడ సంఘం నాయకలు బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీనివాసరావు, టేకులపల్లి సంభయ్యా, బొబ్బిళ్ళ నరసింహా రావు, కృష్ణయ్య, అంజి, ధర్మ, పవన్, రాము, మల్లేష్, వెంకటేష్, శ్రీకాంత్, అనిల్, అభి తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం, 19-08-2025
3

# లక్ష్మీదేవి పేటలో రూ.3 కోట్ల 40 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

- రూ.1 కోటి 60 లక్షల సిఆర్ఆర్ గ్రాంట్
- రూ.1 కోటి 80 లక్షల ఎమ్మార్ ఆర్ గ్రాంట్
- ఆనందం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి :





ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేటలో రూ. 3 కోట్ల 40 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామంలోని బొడ్రాయి నుండి రాజేశ్వరరావు పల్లె వాటర్ ట్యాంకు వరకు సుమారు ఒక కిలోమీటర్ వరకు రూ.1 కోటి 60 లక్షల సి ఆర్ ఆర్ గ్రాంట్ తో పనులు చేపట్టనున్నారు. అలాగే వాటర్ ట్యాంక్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రూ. 1 కోటి 80 లక్షల ఎమ్మార్ ఆర్ గ్రాండ్ తో సిసి రోడ్డు పనులు చేపట్టనున్నారు. స్వాతంత్ర దినోత్సవం రోజు నుండి కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు. రోడ్డు వేసేందుకుగాను పాత బిటి రోడ్డు ను ప్రోక్లైన్ తో తొలగిస్తున్నారు. సిసి రోడ్డు 18 ఫీట్ల వెడల్పుతో వేయనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ రోడ్డు ఏర్పాటుతో గ్రామంలో ప్రధాన రహదారుల గుండా వెళ్లే ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండనుందని అధికారులు తెలిపారు. రూ.3 కోట్ల 40 లక్షల నిధులు వెచ్చించి పనులు ప్రారంభించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చక్రేశ్వర ఆలయం వరకు పాదయాత్ర...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



శ్రావణ సోమవారం సందర్భంగా భక్తులు శివ నామ స్మరణతో ఆలయాలు మారుమోగాయి. సాలురా మండలం మంధర్నా గ్రామ భక్తులు బోధన్ పట్టణం లోని శ్రీఏక చక్రేశ్వర శివ మందిరం వరకు పాదయాత్ర చేపట్టారు. ప్రతి సంవత్సరం చేపట్టే విధంగా ప్రస్తుత శ్రావణ మాసంలో పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ పెద్దలు యువకులు మంధర్నా కాశీ విశ్వనాథ్ మందిరం నుండి బోధన్ లోని శివాలయం వరకు భక్తి భజనలతో పాదయాత్ర నిర్వహించారు. కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా పాదయాత్రగా తరలి వెళ్లారు. మార్గమధ్యంలో భక్తులకు సాలూర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంధర్నా రవి ఆధ్వర్యంలో పండ్లు తేనేటి పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై నరేందర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు ఇల్తేపు శంకర్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# 33 కె.వి నూతన విద్యుత్ లైను ఏర్పాటు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



ముదిగొండ మండలం పమ్మి నుంచి చింతకాని మండలం నాగులవంచ విద్యుత్ స్టేషన్కు అదనపు ప్రయోజనం కొరకు 33 కెవి విద్యుత్ లైన్ ఏర్పాటును విద్యుత్ ఉన్నతాధికారులు నాగలవంచ గ్రామంలో ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ లైన్ వలన నాగులవంచ, చింతకాని, పందిళ్ళపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలకు అదనపు విద్యుత్ సౌకర్యం ఈ విద్యుత్ లైన్ ద్వారా ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు .ఎప్పుడైనా ఖమ్మం నుంచి కానీ ,మధిరనుంచి కరెంటు లో అంతరాయం ఏర్పడితే పమ్మి లైన్ ద్వారా నిరంతరం విద్యుత్ సరఫరా జరుగుతుందని వారు తెలిపినారు .

కార్యక్రమంలో ఎస్ .ఈఇనుగుర్తి శ్రీనివాసాచారి, డి .ఈ నంబూరు రామారావు, భద్ర పవర్ ,నాగేశ్వరరావు, ఏ.డీ.ఈలు తిలక్, కిరణ్ చక్రవర్తి , ఏ.ఈలు అన్నారపు ఉమామహేశ్వరి, చావా శ్రీధర్, ఎస్ ఎస్ ఎస్కుమార్,లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు,లైన్మెన్లు రమేష్ కుమార్, కిషోర్ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ఎంతో గొప్పవి

**సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుంది**

**ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ బండారు రఘు**

**చిన్నప్పటి నుంచే మంచి అలవాటు చేయడం విశేషం : ములుగు సీఐ డి.సురేష్**

టైమ్స్ ఆఫ్ వార్త – ములుగు జిల్లా ప్రతినిధి :





భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రముఖ ఆధ్యాత్మక వేత్త, సామాజిక సమరసతా జిల్లా కన్వీనర్బండారు రఘు, ములుగు సీఐ డి.సురేష్ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలు కలిసిమెలిసి జీవించడం కేవలం భారతదేశంలోనే కనిపిస్తోందని, మన సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని సోమవారం ములుగులోని డీఎల్ఆర్ గార్డెన్స్ లో బాలగోకులం నిర్వహించారు. ములుగులోని బిట్స్, సెయింట్ ఆంథోనీస్, సన్ రైజర్స్, శ్రీ అరవింద, లిటిల్ ఫ్లవర్, సాధన, బ్రాహ్మణి హై స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ హై స్కూల్, వెంకటాపూర్ లోని జోహార్ హైస్కూల్ లకు చెందిన సుమారు 800లమంది చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల నడుమ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన బండారు రఘు మాట్లాడుతూ.. అదేవిధంగా ముఖ్య వక్త గా విచ్చేసిన సామాజిక సమరసత జిల్లా కన్వీనర్ శ్రీ బండారు రఘు మాట్లాడుతూ భారతీయ విలువలు, సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. శ్రీకృష్ణుడి తత్వం తెలుసుకుంటే ప్రపంచంలో ఉన్నత స్థాయిల్లో వెలుగొందుతారన్నారు. మంచి, చెడుల మధ్య భేదాన్ని పిల్లలకు ఎప్పుడూ తెలుపుతూ ఉండాలని తల్లిదండ్రులకు సూచించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో క్రమశిక్షణ అలవడుతుందని, 25ఏళ్లుగా ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు.

ములుగు సిఐ సురేష్ మాట్లాడుతూ గోకులాష్టమిని ఉత్తర భారతంలో ఎక్కువగా చూస్తామని, ప్రస్తుతం ములుగులో చిన్నారులు బుడిబుడి అడుగులు వేస్తూ శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో కనిపించడం సంతోషంగా ఉందన్నారు. చదువుతోపాటు వివిధ అంశాల్లో చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యాలను, కార్యక్రమ నిర్వాహకులను సీఐ అభినందించారు. విద్యార్థుల్లో మంచిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడుతాయని స్పష్టం చేశారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలల యజమానులను సీఐ శాలువాతో సన్మానించి వ్యాస మహర్షి పటం, భగవద్గీత పుస్తకాలను మెమోంటోగా అందించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కనుకల చంద్రారెడ్డి, గౌతమ్ కళాశాల డైరెక్టర్స్ అంబీర శ్రీకాంత్ , ధనుంజయ్ మరియు స్కూల్ ప్రిన్సిపల్స్ ఎండీ.జాయిద్, కొలగాని రజినీకాంత్, కందాల రమేష్, పెట్టెం రాజు, కర్రా రాజేందర్ రెడ్డి, అక్కల సతీష్, ముద్దం సంతోష్, గిరిగాని కవిత, సముద్రాల మధుసూదనాచార్యులు, సురేందర్ రెడ్డి, ధర్మజాగరణ సమితి సభ్యులు రామగిరి శ్రీనివాస్, , కొత్తపల్లి బాబురావు, దేవనూరి జయప్రకాష్, ఇమ్మడి ఓదెలు, తోట తిరుపతి, సల్పాల శ్రీహరి, కుసుమ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గోడ గడియారాలు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



నాగులవంచలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గోడ గడియారాలు పంపిణీ కార్యక్రమంలో చింతకానిమండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంబటి వెంకటేశ్వరరావు, నాగుల వంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం, మాజీ సర్పంచి ఆలస్యం నాగమణి, ఆలస్యంబసవయ్య, వెచ్చ మంగపతి రావు,ముత్తినేని వెంకటేశ్వర్లు , ఎల్లంపల్లి అప్పారావు , బైరువెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ లీడర్ కాసాని బాల కుమార్ గౌడ్, ఎస్ గోపయ్య, మంద గోవిందు, కాంగ్రెస్ సభ్యులు మంద భాస్కర్,బైరు రామ్మూర్తి,అనగాని శ్రీను, గురిజాలవెంకన్నతదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 3 వేల మందికి ఉచిత వైద్య సేవలు

**ఐఆర్‌సీఎస్-డీఎఫ్ ట్రస్ట్-రాందేవ్‌రావు హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో మెగా క్యాంప్**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి






హైదరాబాద్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, డిసేబుల్డ్ ఫౌండేషన్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రాందేవ్‌రావు హాస్పిటల్ నిర్వహించిన ఫ్రీ మెగా సర్జికల్, మెడికల్ క్యాంప్ రాజ్‌భవన్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పాల్గొని క్యాంప్‌ను ప్రారంభించారు. లిలిప్రత్యేక అతిథిగాలిలి షెడ్యూల్డ్ కాస్ట్, ట్రైబల్, మైనారిటీ, డిసేబులిటీ ట్రాన్స్‌జెండర్ ఎంపవర్‌మెంట్ విభాగాల అధికారి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ హాజరయ్యారు.


క్యాంప్ ప్రత్యేకతలు: బీఎండీ, బీఎంఈ, డెంటల్ చెకప్, కంటి పరీక్ష, ఫైబ్రోస్కాన్, జీఆర్‌బీఎస్, ఫిజియోథెరపీ , గైనకాలజీ, జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్ కన్సల్టేషన్, ఉచిత మందులు, టెస్టులు కలిపి రూ.20 వేల విలువైన సేవలు,

3000 మందికి లబ్ధి : వైద్యులు డా. మణికుమార్, డా. వినీష్, డా. ప్రిన్సీ, డా. పవన్, డా. ప్రసన్న, డా. అఖిల, సీఈఓ డా. యోబు తదితరులు. హాస్పిటల్ సిబ్బంది కల్పన, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, అశోక్ తదితరులు సేవలందించారు.

# భారతదేశ మరో శివాజీ సర్వాయి పాపన్న

**ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**

టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



సామాన్య గౌడ కుటుంబంలో పుట్టి మొగల్ చక్రవర్తుల ను ఓడించి గోల్కొండ కోట నేలిన యోధుడు భారతదేశ మరో శివాజీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. సోమవారం సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న తో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...300 ఏండ్ల క్రీతం నాటి సుబేదార్లు, జాగీర్దార్ల నియంత పాలన, వారి అరాచకాలను ఎదురించి తెలంగాణ పౌరుషాన్ని చాటిన యోధుడు తొలి తెలంగాణ బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. పాపన్న మొదటి నుంచి తాము స్వీకరించిన ధనాన్ని పేదలకు పంచిన గొప్ప వ్యక్తి అని అన్నారు. తన రాజ్యంలో ఎవరి పనులు వారు స్వేచ్ఛగా చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రజలపై ఎలాంటి పన్నులు వేయలేదన్నారు. తెలంగాణ బిడ్డల పౌరుషాన్ని ప్రపంచానికి చాటిన పాపన్న విగ్రహాన్ని లండన్ లోని ఆల్బర్ట్ మ్యూజియంలో నాటి ప్రముఖ విప్లవ యోధుల సరసన పెట్టడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు యాదవ్, యువజన నాయకులు పెద్ద బోయిన అజయ్, సం విధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్, సీనియర్ నాయకులు కొండ రాజు,కలకోట్ల మల్లేష్, మోడెమ్ ఉపేందర్, వీరబోయిన రాములు, యాదవ్, లింగమల్లు, అచ్చయ్య, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్న మందుల సూర్యకిరణ్

**కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



జూబ్లీహిల్స్ సీఎం నివాసంలో తెలంగాణ రాష్ట్ర ఆపద్బాంధవుడు పేదల పెన్నిధి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డినీ మర్యాదపూర్వకంగా కలిసి కుటుంబ సమేతంగా వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. వారి సమయం ఆశీర్వాదం ఇచ్చినందుకు సీఎం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన మందుల సూర్య కిరణ్ కుటుంబం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందని తెలియజేశారు.

# కారు దిగి హస్తం గూటికి..

**వివిధ పార్టీల నుండి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్



తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క సమక్షంలో బ్రాహ్మణపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మల్లు నందిని విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరిన వారు మడుపల్లి గోపి,మడుపల్లి సాయి, గుజ్జర్లపూడి లాజర్, జెర్రిపోతుల ఆదాం, తేరాల నాగరాజు చేరడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ ఇశ్రాయేలు మరియు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంగసాని రాఘవరావు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ అచ్చయ్య, మాజీ సర్పంచ్ దామాల బాబు, గాదె నరోత్తమ రెడ్డి, ఈది అనిల్ కుమార్ నెహ్రూ, పెద్దప్రోలు మస్తాన్, వంగల వెంకటేశ్వర్లు, గుజ్జర్లపూడి వినయ్ ఇంకను కాంగ్రెస్ పార్టీలో చేరారు

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025


# సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను స్పూర్తి గా తీసుకోవాలి

**చదువు ద్వారా నే సమాజంలో మార్పు వస్తుంది**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)



సమాజంలోని ప్రతి ఒక్కరు సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు స్పూర్తి గా తీసుకని ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరం లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ..సర్దార్ సర్వాయి పాపన్న 375 వ జయంతి వేడుకలకు ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ముందుగా జిల్లా కలెక్టర్ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూల మాలవేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న ఆనాటి మొఘల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేయడమే కాకుండా ప్రజలలో పోరాట పటిమ పై దశ, దిశ, నిర్దేశం చేస్తూ వారికి న్యాయం చేసేందుకు కృషి చేశారని అన్నారు. సర్వాయి పాపన్న అట్టడుగు, బలహీనవర్గాల సంక్షేమానికి కృషి చేశారని, కోటలు కట్టించారని, సాగునీటి మీద పోరాటం చేశారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ సమస్యలపై దృష్టి పెట్టి సమాజంలో వెలుగు నింపాలని, ప్రజలలో ప్రేరణ తీసుకోచ్చి సమాజంలో మార్పులు తీసుకురావాలని , అందుకు చదువు ఒకటే పరిష్కారం అని అన్నారు.చదువు ద్వారానే సమాజంలో మార్పు వస్తుందని, కొత్త తరానికి ఒక బలమైన జీవితాన్ని ఇవ్వడానికి కృషి చేయాలని కోరారు. వివిధ అభివృద్ధి పనులు, శాఖల వారి పనులు, విద్య ఆరోగ్యం మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని, సర్దార్ సర్వాయి పాపన్న చేసిన మంచి పనులను స్పూర్తిగా తీసుకుని పిల్లలకు చెప్పి వారిలో స్పూర్తి నింపాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాం బాబు, బీసీ సంక్షేమ అధికారి ఎల్. శ్రీనివాస్, షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి దయానంద రాణి, డి ఆర్ డి ఎ పి డి వి.వి. అప్పారావు, డీఈవో అశోక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, డీఎఫ్ఓ సతీష్, బొర్రా రాములు, గోపా జిల్లా ప్రెసిడెంట్, ఏలుగురి గోవిందు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రెసిడెంట్, వెంకన్న గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సెక్రటరీ, డాక్టర్ బంటు కృష్ణ, జర్నలిస్ట్ సంఘం జిల్లా సెక్రెటరీ, తన్నీరు రామ ప్రభ, బీసీ సంక్షేమ శాఖ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, కంచుకోట వెంకట్, పోసల సంఘం ప్రెసిడెంట్, బీసీ సంఘం నాయకులు డా.ఊర రామ్మూర్తి, చలమల నరసింహ, సత్యనారాయణ పిళ్ళై అడ్వకేట్, టీఎన్జీవోస్ జిల్లా సెక్రెటరీ దున్న శ్యామ్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపురం నిర్మాణ శంకుస్థాపన..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం దీనబంధు కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి గోపుర నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ప్రముఖ యాగ్నికులు శ్రీహరి ఆచార్యుల చేతుల మీదుగా వేదమంత్రోచ్చారణల నడుమ, శాస్త్రోక్త పద్ధతిలో శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కాలనీ వాసులు, సంఘ అధ్యక్షులు మహేందర్ నాయక్, కోశాధికారి ఆవుల రాజు, గిరి, మోహన్ రావు, వెంకటేశ్వర శెట్టి, బాలు, వెంకటయ్య, గణేష్, బసవరాజు, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శంకుస్థాపన వేడుకలను విజయవంతం చేశారు. గోపుర నిర్మాణ ప్రారంభం భక్తులకు ఆనందాన్ని కలిగించిందని, ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలనే అభిప్రాయం వ్యక్తమైంది...

# రాజగోపాల్ రెడ్డి పెంపుడు కుక్కలు అవాకులు చవాకులు

**కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అనుచరుల హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్: గజం శ్రవణ్ నేత



మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధి పై వివాదం ముదురుతోంది. ఎంపీ రాజగోపాల్ రెడ్డి అనుచరులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిపై అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని ప్రభాకర్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. "పారాషూట్ రాజకీయ నాయకుడిగా వచ్చిన రాజగోపాల్ రెడ్డి కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పటికీ మునుగోడు అభివృద్ధికి ఏమి చేయలేదు. స్వశక్తితో, ఉద్యమం చేసి కిందిస్థాయి నుండి పైకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేసిన ఘనత కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిదే" అని వారు స్పష్టం చేశారు. రాజగోపాల్ రెడ్డి గెలిచిన తర్వాత ఏ పార్టీలో ఉంటారో ఆయన్నికే తెలియదని, తాను రాజీనామా చేశానని చెప్పి 572 కోట్ల నిధులు తెచ్చినట్లు చెప్పుకోవడం తప్పు అని అన్నారు. "ఆ నిధుల కోసం ప్రతి మంత్రి వద్ద, కార్యాలయాల వద్ద తిరిగి నిధులు మంజూరు చేసుకున్నది ప్రభాకర్ రెడ్డి" అని పేర్కొన్నారు. "20 నెలలుగా మీరు అధికారంలో ఉన్నారు అభివృద్ధి ఎందుకు చేయలేదు?" "రాజగోపాల్ రెడ్డి దగ్గర ఉన్న కొందరు వ్యక్తులు ప్రభాకర్ రెడ్డి వెన్నుపోటు పొడిచి ఆయన దగ్గరకు వెళ్లారు. రాజగోపాల్ రెడ్డి స్థానికుడు కాదుకావున మునుగోడు పై ఆయన చూపిస్తున్న ప్రేమ కపట ప్రేమే" అని వారు విమర్శించారు. "రాజగోపాల్ రెడ్డి పెంపుడు జంతువులు మరొకసారి ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే నియోజకవర్గంలో తీరుగానీయం" అని ప్రభాకర్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు,**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి లోని తూర్పు కమాన్ దగ్గర ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, ప్రభాకర్ గౌడ్, పూలమాల వేసి నివాళులర్పించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి అయిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సమాజానికి చేసిన మేలు భావితరాలకు తెలియాల్సి ఉందని బహుజనుల కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు.

# కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో మైనర్ బాలిక దారుణ హత్య..

**ఒంటరిగా ఉన్న మైనర్ బాలికను హత్య చేసిన గుర్తు తెలియని దుండగులు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి లో దారుణం చోటు చేసుకుంది. సంగీత్ నగర్ లో నివాసం ఉంటున్న, బాలిక తల్లిదండ్రులు, తండ్రి పేరు కృష్ణ, తల్లి పేరు రేణుక, ప్రైవేట్ ఉద్యోగులు ఆఫీస్ కి వెళ్ళిన తల్లిదండ్రులు, తల్లిదండ్రులు పనికి వెళ్లడంతో బాలిక(12), బాలిక ఒంటరిగా ఇంట్లోనే ఉన్నట్లు తెలుస్తోంది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీంతో పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అదనపు సమాచారం అందాల్సి ఉంది...

# ప్రజాసమస్యలపై గళమెత్తిన బిజెపి నేత వినోద్ కుమార్ గౌడ్

- కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ సర్వీస్ రోడ్ పై అక్రమ వ్యాపారాలతో ట్రాఫిక్ ఇబ్బందులు..
- పరిష్కారించాలంటూ ప్రజావాణిలో ఫిర్యాదు..
- లేదంటే నిరాహార దీక్షకు సిద్ధం..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115వ డివిజన్ నందు గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న ప్రజాసమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం కూకట్ పల్లి జిహెచ్ఎంసి కార్యాలయం నందు డిప్యూటీ కమిషనర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో ప్రధానంగా నెలల తరబడి వెలగని వీధి దీపాలు, పార్కుల యందు పేరుకు పోతున్న చెత్తాచెదారం, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ, పోలింగ్ వ్యవస్థ, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న హాస్టల్లు ముఖ్యంగా సర్వీస్ రోడ్లపై అక్రమ వ్యాపారాలతో ట్రాఫిక్ ఇబ్బందులు వంటి పలు ప్రజాసమస్యలను డిప్యూటీ కమీషనర్ కి దృష్టికి తీసుకువెళ్లారు, ఇప్పటికే రెండు పర్యాయాలు వినతి పత్రాలు సమర్పించినా ఎటువంటి చర్యలు లేవనీ.. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని వీలైనంత త్వరగా పరిష్కరించాలని కోరారు, లేదంటే భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జి మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు తిరుపతి రెడ్డి, శివ చారి, వెంకటరమణ, సూరిబాబు, ప్రేమ్ కుమార్, సంతోష్, మధు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రేణుక, తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీక

**- దొడ్ల వెంకటేష్ గౌడ్**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ కమాన్ ఎదురుగా ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్, మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అని అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి స్పూర్తిగా నిలిచిన సర్వాయి పాపన్న వీరగాథను పాపన్న జయంతి సందర్భంగా స్మరించుకున్నారు. ఆనాటి సమాజంలో నెలకొన్న నిరంకుశ రాజరిక పోకడలకు వ్యతిరేకంగా సబ్బండ వర్గాలను ఏకం చేసి, పాపన్న పోరాడిన తీరు గొప్పదని గుర్తు చేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, పాండుగౌడ్, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, ఆంజనేయ ప్రసాద్ గౌడ్, రాందాస్ గౌడ్, పోశెట్టిగౌడ్, బ్రహ్మానంద గౌడ్, రామస్వామి, షౌకత్ అలీ మున్నా, మల్లేష్, గుడ్ల శ్రీనివాస్, శ్రీశైలం గౌడ్, సందీప్ గౌడ్, రవీందర్, నాగరాజు, ఖలీమ్, గౌస్, సంపత్, తదితరులు పాల్గొన్నారు...

# నామకరణ వేడుకలో పాల్గొన్న ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్‌పల్లి లోని తబలా ఫంక్షన్ హాల్ లో పిల్ల సుదర్శన్ నాయుడు పిల్ల శిరీష కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన నామకరణ వేడుకకు సుదర్శన్ నాయుడు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి తన్విత పాపకు ఆశీర్వాదాలు అందించి పాప భవిష్యత్తు ఆరోగ్యవంతంగా, ఆనందమయంగా, విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రేమ్ కుమార్ కుటుంబ సభ్యులతో ముచ్చటిస్తూ వారి ఆనందంలో భాగస్వాములు అయ్యారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు వేముల మహేశ్,కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ, పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గనున్న ఏసీల ధరలు!

న్యూఢిల్లీ, ఆగస్టు : జీఎస్టీ స్లాబ్‌లు మారితే ఏసీల ధరలు రూ.2,500 వరకు తగ్గే వీలున్నది. ప్రస్తుతం ఏసీలపై 28 శాతం జీఎస్టీ విధిస్తుండగా, త్వరలో ఈ స్లాబ్‌ను ఎత్తివేస్తామని కేంద్రం చెబుతున్నది. దీంట్లో ఉన్న మెజారిటీ వస్తువులు 18 శాతం స్లాబ్‌లోకి మారనున్నాయి. దీంతో ఏసీలపై 10 శాతం వరకు జీఎస్టీ తగ్గే అవకాశాలున్నాయి.

# తెలంగాణలో మార్వాడి గో బ్యాక్ ఉద్యమం

- వడ్డీ వ్యాపారం పేరుతో ప్రజల నుండి అధిక వడ్డీలు వసూల్
- మార్వాడీలు బిజెపి ముసుగులో దళితులపై దాడులు
- మాదిగ జేఏసీ భువనగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి చింతకుంట్ల చింతయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారి ఆదేశాల మేరకు 20వ తారీకు నా హైదరాబాద్ లో జరగబోయేటువంటి మార్వాడి గో బ్యాక్ సదసుకు భువనగిరి పార్లమెంటు నుంచి అత్యధిక సంఖ్యలో పాల్గొని తెలంగాణ అస్తిత్వాన్ని, తెలంగాణ వ్యాపారాలను నష్టపరుస్తున్నటువంటి మార్వాడీలు ముఖ్యంగా దళితులపై దాడులు చేస్తూ బిజెపి పార్టీ మద్దతుతో మత ముసుగు వేసుకొని అరాచకాలకు పాల్పడుతూ స్థానికంగా తెలంగాణలోనీ పల్లెలలో ప్రజలకు అనుసంధానంగా వ్యాపారాలు కొనసాగిస్తున్నటువంటి కోమట్లకు అదేవిధంగా హంసలి (బంగారం వ్యాపారం) చేసేటువంటి వారికి తీవ్ర నష్టం చేస్తూ అన్ని వ్యాపారాలలో మార్వాడీలే ఉండి నాసిరకం వస్తువులు అమ్ముతూ జిఎస్టి కట్టకుండా బిల్లులు ఇవ్వకుండా సంపాదించుకుంటూ, వడ్డీ వ్యాపారం పేరుతో ప్రజల నుండి అధిక వడ్డీలు వసూలు చేస్తూ మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ యాస భాషను కూడా అవమానపరుస్తూ హేలణపూరితమైన మాటలతో తెలంగాణ అస్తిత్వంపై దెబ్బతిస్తున్నటు వంటి మార్వాడీలు అని అన్నారు.ఎక్కడ నుండో గుజరాత్, రాజస్థాన్ నుంచి వచ్చి ఇక్కడ మన పైన వారి పెత్తనం ఏంది అనే అంశంపై తెలంగాణ ఉద్యమం ద్వారా ఆంధ్ర వలస దారుల నుండి ఏ విధంగా అయితే మన రాష్ట్రాన్ని రక్షించుకున్నామో అదేవిధంగా మార్వాడీల నుండి కూడా మన రాష్ట్రాన్ని మన అస్తిత్వాన్ని కాపాడుకోవాలని భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జి చింతకుంట్ల చింతయ్య మార్వాడి గో బ్యాక్ అంటూ పిలుపునివ్వడం జరిగింది అని అన్నారు, అతి త్వరలో తుంగతుర్తి లో కూడా పెద్ద ఎత్తున స్థానిక వ్యాపారులతో కలిసి మార్వాడి వ్యాపారుల విధివిధానాలపై తుంగతుర్తి బందుకు కూడా పిలుపునివ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025


# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపై నిరాధార ఆరోపణలు చేస్తే నాలిక కోస్తాం

**బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఆడెపు సురేష్ కుమార్ హెచ్చరిక**

టైమ్స్ ఆఫ్ వార్త – సంస్థాన్ నారాయణపురం రిపోర్టర్: గజం శ్రవణ్ నేత



“కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గూర్చి మాట్లాడే నైతిక విలువ లేని వాళ్ళు కూడా విమర్శిస్తున్నారు వాళ్ల మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉంది” అని బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు ఆడెపు సురేష్ కుమార్ మండిపడ్డారు. “మునుగోడు నియోజకవర్గ ఉపఎన్నికల సమయంలో కేసీఆర్ ప్రభుత్వం, జిల్లా మంత్రి సహకారంతో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చొరవతో 500 కోట్ల పైగా అభివృద్ధి నిధులు మంజూరు అయ్యాయి. ఆ పనులు చేసుకోలేకపోయిన వారు ఈరోజు అనవసర విమర్శలు చేయడం సహించేది కాదు,” అని ఆయన హెచ్చరించారు. “ప్రభుత్వం లేనప్పుడు నిధులు తెచ్చానని గొప్పలు చెప్పుకునే నాయకులు ం ఇప్పుడు అధికారంలో ఉండి రెండు సంవత్సరాలుగా ఎన్ని కోట్ల నిధులు తెచ్చారో శ్వేతపత్రం విడుదల చేయగలరా? రాజగోపాల్ రెడ్డి స్వయంగా అనేక ప్రెస్‌మీట్‌లలో ‘కేసీఆర్ పాలనే బాగుంది’ అని చెప్పాడు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆయనే బహిరంగంగా విమర్శించాడు. వృద్ధులకు 4000 పింఛన్ ఇవ్వడం లేదు, మహిళలకు 2500 ఇవ్వడం లేదు, రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదు. చేనేత రుణమాఫీ సొంత డబ్బుతో చేస్తానని హామీ ఇచ్చి మోసం చేశారు. చేనేత పరిశ్రమలు కుప్పకూలిపోయాయి,” అని సురేష్ కుమార్ వ్యాఖ్యానించారు. “నిధులు, పదవులు అన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రమే తీసుకెళ్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతోంది. రాజగోపాల్ రెడ్డి అనేకసార్లు దీనిపై గగ్గోలు పెడుతున్నాడు. ఇది నిజమే కదా? కాంట్రాక్టులు అన్నీ ఆంధ్ర బడ కాంట్రాక్టర్లకు అప్పగిస్తు న్నారు. స్థానికులకు ఏ అవకాశమూ లేదు,” అని ఆయన ఆరోపించారు. “ఉపఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు. అభివృద్ధి కోసం పని చేసే వాళ్లు ఎవరో, పేరు కోసం పని చేసే వాళ్లు ఎవరో ప్రజలకు తెలుసు. మళ్లీ ప్రభాకర్ రెడ్డిపై, బీఆర్ఎస్ పార్టీపై, కేసీఆర్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే నాలిక కోస్తాం ం ఖబర్దార్!” అని సురేష్ కుమార్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు నలపరాజు రమేష్, జిల్లా నాయకులు నలపరాజు స్వామి, యువజన విభాగ నాయకులు తరుణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గుడి ప్రారంభోత్సవంలో యాజమాన్యం తీరు సరికాదు

**ఐఎన్టియుసి ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

ఏరియాలోని కాసీపేట 1ఏ టన్నల్ వద్ద సోమవారం నిర్వహించిన మైసమ్మ గుడి ప్రారంభోత్సవంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, సింగరేణి యాజమాన్యం వ్యవహరించిన తీరు సరైనది కాదని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్(ఐఎన్టియుసి) ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. గుడి ప్రారంభోత్సవంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ, సింగరేణి ఏరియా యాజమాన్యం సొంత నిర్ణయాలు అవలంబించడం సరైనది కాదని సూచించారు. గుడి కేవలం యాజమాన్యం గుర్తింపు సంఘానిదేనా అని ప్రశ్నించారు. ఇలాంటి వాటికి చాలా సందర్భాల్లో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కి సింగరేణి యాజమాన్యం వత్తాసు పలుకుతుందని ఆరోపించారు. దేవుడి విషయంలో సైతం కార్మికులను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు. సింగరేణి వ్యాప్తంగా ఏ గని పై గుడి కట్టిన కార్మికులను, అన్ని సంఘాల యూనియన్ నాయకులను కలుపుకొని, గుడికి సేవలు చేస్తారని, కానీ కాసీపేట 1ఏ లో మాత్రం వేరే తంతు జరుగుతుందన్నారు. గుడి నిర్మాణానికి విరాళాలు కార్మికులవి కానీ పెద్దరికం మరొకరివి అని, సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అన్న చందంగా గుర్తింపు సంఘం వ్యవహరిస్తుందని విమర్శించారు. కార్మికులకు సంబంధించిన గుడిలో ఇచ్చే తీర్థ ప్రసాదాల సైతం నోచుకోకుండా యాజమాన్యం, గుర్తింపు కార్మిక సంఘం చేస్తున్నాయని ఆరోపించారు. గతంలో సైతం సమ్మక్క సారలమ్మ అమ్మవారి పేరిట గుర్తింపు సంఘం, యజమాన్యం కలిసి మేకలు కోసుకొని, దావతులు చేసుకున్నారని, అదే తంతును గనులపై సైతం కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి వాటిని కార్మికులు, కార్మిక సంఘాలు సహించవని తెలిపారు. గనులపై ఎలాంటి పూజలు నిర్వహించిన అధికారులే విరాళాలు వేసుకొని, పూజలు చేయించాలని డిమాండ్ చేశారు.

# పేకాట శిబిరంపై శివ చౌదరి ఘాటు వ్యాఖ్యలు

**ఎమ్మెల్యే కృష్ణారావు స్పందించాలి**

టైమ్స్ ఆఫ్ వార్త – కూకట్ పల్లి

“కూకట్ పల్లి ఫామ్ హౌస్ పేకాట శిబిరం వెనుక ఎవరు ఉన్నారు? ఎవరిని కాపాడుతున్నారు? ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తక్షణం స్పందించాలి” అని కాంగ్రెస్ నాయకుడు శివ చౌదరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శివ చౌదరి మాట్లాడుతూ “ఈ ఫామ్ హౌస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వియ్యంకుడు తులసిరావు పేరిట ఉందని అందరికీ తెలుసు. అయితే ఆయన పేరును పేపర్‌లలో, మీడియాలో ఎందుకు బయటకు రానీయలేదు? పేకాట శిబిరాన్ని నడిపేది ఎవరో తెలిసినా ఎందుకు కాపాడుతున్నారు?” అని ప్రశ్నించారు. “ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌కు కూతవేటు దూరంలో ఈ పేకాట శిబిరం నడుస్తోంది. ఇప్పటివరకు మాధవరం కృష్ణారావు ఎందుకు మీడియా సమావేశం పెట్టలేదు? ఎందుకు ఫామ్ హౌస్ సీల్ చేయలేదు?” అని నిలదీశారు. “ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు పేరు ఎక్కువగా వినిపించింది. కానీ మొదటి రెండు గంటలపాటు ఆయన ఫోటోను మీడియాకు ఎందుకు ఇవ్వలేదు? రెండు గంటల తర్వాత హైలైట్ చేస్తూ సోషల్ మీడియాలో రిలీజ్ చేయడం వెనుక పన్నాగమా?” అని శివ చౌదరి ప్రశ్నించారు. “బీఆర్ఎస్ లో ఆధిపత్య పోరులో భాగంగా నవీన్ రావు కుటుంబాన్ని కావాలనే ఇరికించారా? ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పట్టుబడటం సహజమా? లేక మరో వర్గం కుట్రా? కార్పొరేటర్ టికెట్ కోసం ప్రత్యర్థి వర్గం కావాలనే ఇరికించిందా?” అని ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. “కూకట్ పల్లి ప్రజలకు పాఠం నేర్పబోతున్నామని చెప్పే ఎమ్మెల్యే ముందుగా తన బంధువులు నడుపుతున్న పేకాట శిబిరం పై చర్యలు తీసుకోవాలి. ఈ దందా వెనుక ఎవరు ఉన్నారో స్పష్టంచేయాలి” అని శివ చౌదరి డిమాండ్ చేశారు.

# బిజెపికి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదు

**యూరియా కొరత పాపం బిజెపి దే**

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బిజెపికి తెలంగాణ రైతుల పట్ల ప్రేమ లేదని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు. సోమవారం ఢిల్లీలోని పార్లమెంట్లో రాష్ట్రంలో యూరియా కొరత పై ఆయన సహచర ఎంపీలతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో యూరియా కొరత వల్ల రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వానికి తెలిసేలా ఆందోళన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణ ఎంపీల్లో 50 శాతం ఉన్న బీజేపీ ఎంపీ లు 50 శాతమైన ఎరువులు సాధించాలని డిమాండ్ చేశారు. యూరియా కొరత పాపం బీజేపీ దే అని, న్యాయంగా రాష్ట్రానికి కేటాయించిన ఎరువులను వెంటనే సరఫరా చేయాలన్నారు. తెలంగాణకు కేటాయించిన యూరియాను బీజేపీ పాలిత రాష్ట్రాలకు దారి మళ్లిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ విదేశాంగ విధానాల డొల్లతనం వల్లే దేశంలో ఎరువుల కొరత, తెలంగాణ వ్యాప్తంగా రైతాంగం ఎదుర్కుంటున్న ఎరువుల కొరత అంశంపై పార్లమెంట్ లో చర్చ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్సిఎల్ విషయంలో కేంద్రం ఉదాసీనంగా ఉందని, పెద్దపల్లి ఎంపీగా తన తండ్రి, ప్రస్తుత రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఉన్నప్పుడు 10 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి,ఆర్ఎఫ్సిఎల్ కు ప్రాణం పోశారని గుర్తు చేశారు. మేక్ ఇన్ ఇండియా అంటూ గొప్పగా చెప్పుకునే దేశ ప్రధాని మోడీ మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్ట్ లో ఒక్కటైన విజయవంతం చేశారని ప్రశ్నించారు.

# ఛాయాచిత్రం ఆయనకు ప్రాణం





**ఛాయాచిత్రాల చిత్రీకరణలో ఆయన తీరే వేరు**

**జిల్లాకి కేంద్రానికి చెందిన ఉమా యాడ్స్ నిర్వాహకుడు జక్కుల రాజు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఆయనకు కంటికి కనబడ్డ సంఘటనలను ,సామాజిక అంశాలను తన కెమెరాలు బంధించి, ఫోటోగ్రఫీ కలతో అందరిని ఆకట్టుకుంటూ, ఎందరో మన్ననలను పొందుతున్నాడు జిల్లాకి కేంద్రానికి చెందిన ఉమా యాడ్స్ నిర్వాహకుడు జక్కుల రాజు. ఇప్పటికే పలువురు కలెక్టర్లు, రెవెన్యూ, మున్సిపల్ పోలీస్ శాఖ అధికారులచే ప్రశంసలు, సన్మానాలు పొందుతూ, జిల్లాలో ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా రాణిస్తూ, ప్రత్యేకమైన గుర్తింపు సాధించాడు. 25 సంవత్సరాలకు పైగా ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేస్తూ, ఇప్పటివరకు సార్వత్రిక ఎన్నికల్లో ఆరు, ఏడు సార్లు ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫీ చేసి, పలువురు రెవెన్యూ ఉన్నత అధికారులతో జక్కుల రాజు అనేకమైన ప్రశంసాలు పొందాడు. అంకితభావంతో తన కెమెరాతో వైవిధ్యమైన ఫోటోలు బంధించి, మంచిర్యాల మున్సిపాలిటీకి పోలీస్ శాఖకు, రెవెన్యూ డిపార్ట్మెంట్ కు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ చేస్తూ, కొన్ని అద్భుతమైన డాక్యుమెంటేషన్ చేసి, ఉత్తమ ఫోటోగ్రాఫర్ గా గుర్తు పొందాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ జిల్లా కలెక్టర్, ఉట్నూరు ఇన్చార్జి పీవో వరుణ్ రెడ్డి లు రాజుని గాంధారి ఖిల్లా డాక్యుమెంటేషన్ ఆల్బమ్ చూసి, అంకితభావం చేసే అరుదైన ఫోటోగ్రఫీని, డాక్యుమెంటేషన్ విధానాన్ని మెచ్చుకొని ఉమా యాడ్స్ రాజును ఘనంగా సత్కరించారు. 2017లో అప్పటి జిల్లా కలెక్టర్ కర్ణన్ చే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే జిల్లా ప్రతిభ ప్రశంస పత్రాన్ని, అవార్డును స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఆయనకు ప్రధానం చేశారు. అదే విధంగా రాష్ట్ర అవతర దశాబ్ది ఉత్సవాలు–2023 ఉత్సవాలకు అద్భుతమైన డాక్యుమెంటేషన్, ఫోటోగ్రఫీ అందించినందుకు సైతం అప్పటి అడిషనల్ కలెక్టర్ రాహుల్ సైతం రాజును ప్రశంస పత్రం ఇచ్చి, సత్కరించారు. పోలీస్ మీకోసం అనే డాక్యుమెంటేషన్ ను చూసి అప్పటి కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ సైతం జక్కుల రాజుకు ప్రశంసల వర్షం కురిపించారు. అదే విధంగా జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జిల్లావ్యాప్తంగా మూడు నియోజకవర్గాలలో సుమారుగా 100 మంది వీడియో ఫోటోగ్రాఫర్లను ఏర్పాటు చేసి, వారికి మంచి శిక్షణ ఇచ్చి, ఎన్నికలు విజయవంతం చేసినందుకు అప్పటి మంచిర్యాల ఆర్డీవో వడాల రాములు సైతం జక్కుల రాజు ను ప్రశంస పత్రాలు ఇచ్చి, సత్కరించారు. ఆ నేపథ్యంలోనే సమ్మక్క సారలమ్మ జాతర వజ్రో ఉత్సవాలపై డాక్యుమెంటేషన్ చేసి, గుర్తింపు పొందిన ఉమా యాడ్స్ రాజు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ కాంపిటేషన్ లో పాల్గొని రెండో బహుమతి సొంతం చేసుకున్నాడు. అదే విధంగా జిల్లాస్థాయి ఫోటోగ్రఫీ పోటీల్లో పలుమార్లు ఎన్నో అవార్డులు సాధించాడు. అందరితో కలివిడిగా స్నేహపూర్వక ఉండే జక్కుల రాజు ఫోటోగ్రఫీలో రారాజుగా నిలుస్తున్న రాజు మరెన్నో ఉత్తమ డాక్యుమెంటేషన్ తీసి ఫోటోగ్రఫీ లో జాతీయ, రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందేలా నిరంతర శ్రామికునిలా శ్రమిస్తున్నాడు. ప్రతినిత్యం ఫోటోగ్రఫీనీ ప్రేమిస్తూ, ఆరాధిస్తూ, ఉమా యాడ్స్ స్టూడియో జక్కుల రాజు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రాఫర్ జక్కుల రాజు పై ప్రత్యేక కథనం.


# శిథిలావస్థలో ఉన్న ఇంటిని తొలగించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామానికి చెందిన ఇంటిని ఆ ఇంటి యజమానులు నివసించకుండా ఇంటిని పట్టించుకోకపోవడంతో ఇల్లు పూర్తిగా శిథిలావస్థకు చేరి, ప్రమాదకరంగా మారిందని, వెంటనే ఆ ఇంటిని తొలగించాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన స్థానిక బిజెపి నేతలతో కలిసి ఇంటి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇల్లు, ఇంటి ప్రహరీ గోడలు శిథిలావస్థలో ఉండి, ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితిలో స్థానికులు భయాందోళన గురవుతున్నారని, ఈ దారిలో నడవడానికి పిల్లలు, వృద్దులు భయపడుతున్నారని తెలిపారు. ఈ విషయమై ఎన్నిసార్లు ఇంటి యజమానులకు తెలిపిన వారి నుండి స్పందన లేదని ఆరోపించారు. భారీ వర్షాలు నేపథ్యంలో పరిస్థితి మరింత భయంకరంగా మారిందన్నారు. ఇంటి పరిసరాలలో దట్టమైన పిచ్చి మొక్కలు పెరిగి, భయంకరమైన పాములు, దోమలకు ఆవాసం కావడంతో స్థానికులు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ విషయమే గత ఐదు నెలల క్రితం పట్టణ మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ స్పందించి, సమస్యను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలు, విద్యుత్ స్తంభాలు, పిచ్చి మొక్కలు ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు రజిత, ప్రియాంక, పోచంపల్లి శ్యాంసుందర్, శేఖర్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వారాయి పాపన్న గౌడ్ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బహుజన వీరుడు “మహారాజు” సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఘన బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద గల విగ్రహాల పార్కులో గల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన ధీరత్వానికి ప్రతీక అని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట స్ఫూర్తితో బహుజనులు అందరి ముందుకు సాగి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే బీసీ కులాలు అన్ని ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, ధర్మనం దేవేందర్, శంకర్, చంద్రమోహన్, గూపన్ పల్లి శంకర్, గంగాకిషన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సాలూర మండల శివారులో మంజీరా నదికి ఉదృతంగా ప్రవహిస్తుంది. నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లను ఎత్తివేయడంతో మంజీరా నదిలో నీరు భారీగా వచ్చిచేరుతుంది.నిజాం కాలం నాటి పాత బ్రిడ్జి నీటమునిగింది.మండల తహసీల్దార్ శశిభూషణ్,ఆర్ఐ మెహరానంద్ వంతెనవద్ద పరిస్తుతులను పరిశీలించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మంజీరా పరీవాహక ప్రాంతాల ప్రజలు, పశువుల కాపరులు అప్రమత్తంగా ఉండాలని మంజీరా వద్దకు వెళ్లవద్దని సూచిస్తున్నారు.సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ,పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025



# నిజామాబాద్ జిల్లా మహిళ జట్టుకు రాష్ట్రస్థాయి బేస్ బాల్ ఛాంపియన్షిప్

### తృతీయ స్థానం దక్కించుకున్న జిల్లా పురుషుల జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా మహిళా జట్టు రాష్ట్రస్థాయి బేస్బాల్ ఛాంపియన్షిప్ ట్రోఫీని కైవసం చేసుకుంది. అదేవిధంగా పురుషుల జట్టు తృతీయ స్థానాన్ని దక్కించుకుంది. అదిలాబాద్ జిల్లాలో 5వ తెలంగాణ సీనియర్ బేస్ బాల్ మహిళల, పురుషుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర బేస్ బాల్ జనరల్ సెక్రెటరీ శ్వేతా, ట్రెజరర్ డాక్టర్ కే. కృష్ణ అదిలాబాద్ బేస్ బాల్ అసోసియేషన్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కాలా శ్రీనివాస్ హాజరయ్యారు. అయితే నిజామాబాద్ వర్సెస్ హైదరాబాద్ జట్ల ఫైనల్ మ్యాచ్ ను వర్షం కారణంగా రెండు జట్లను జాయింట్ విన్నర్ లుగా ప్రకటించారు. ఈ జట్లకు తెలంగాణ బేస్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్వేతా, ట్రెజరర్ డాక్టర్ కృష్ణ, జిల్లా మహిళలకు ప్రథమ స్థానం, పురుషుల విభాగంలో తృతీయ స్థానం సాధించిన నిజామాబాద్ జట్టుకు ఈ రెండు జట్లకు ట్రోఫీలను బహుకరించారు. ఈ టోర్నమెంట్ లో శుద్ధపల్లి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి లిఖిత బెస్ట్ క్యాచర్ అవార్డ్ అందుకుంది. ఈ సందర్భంగా జిల్లా మహిళా పురుషుల జట్లను జిల్లా బెజ్బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్. మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హన్మంత్ రెడ్డి, మల్లేష్ గౌడ్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, గంగామోహన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజారెడ్డి, జాయింట్ సెక్రెటరీ సుజాత, నవీన్, జోష్ణ, నర్మద, అకాడమీ కోచ్ నరేష్, మౌనిక, అనికేత్ క్రీడాకారులను అభినందించారు.




# సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు తక్షణమే నివేదికలు సమర్పించాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు మంగళవారం సాయంత్రం లోపు ఆయా శాఖల వారీగా నివేదికలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా కలెక్టర్ సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాల భవనాలపై సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటు, నీటి పారుదల, మిషన్ భగీరథ శాఖలకు చెందిన ఖాళీ స్థలాలలో వీటి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆయా శాఖల అధికారులు సౌర విద్యుత్ ఫలకాల ఏర్పాటుకు వీలుగా ఉన్న ప్రభుత్వ కార్యాలయాల భవనాల పూర్తి వివరాలను నిర్దేశిత నమూనాలో పొందుపరుస్తూ, మంగళవారం సాయంత్రం లోపు సమర్పించాలని, సౌర ఫలకాల ఏర్పాటుకు కావలసిన వైశాల్యం, విద్యుత్ కనెక్షన్ వివరాలను అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్ ఏసీపీ వెంకటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగులందరు నిబద్ధతతో పని చేయాలి

### ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో వారికి కేటాయించిన పనులను నిర్వర్తించాలని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ చైర్మన్,ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ ఆర్ విజయ్ ప్రసాద్ తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఏరియాలోని కేకే ఓసిపి మూడు బదిలీల్లో మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను, సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం,ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు.అదేవిధంగా ఉద్యోగులందరూ తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ సభ్యులు డిజిఎం ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జా, డిజిఎం ఎఫ్ అండ్ ఆర్విఎస్ఆర్కే ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు సత్తూరి రమేష్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసి ఓసిపి పిట్ కార్యదర్శి కుమారస్వామి,కేకే ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ఓసిపి ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, ఓసిపి సంక్షేమ అధికారి సందీప్, ఓసిపి అధికారులు, ఉద్యోగులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన సుందిళ్ల నరేందర్, సుందిళ్ల రాజమ్మ, సుందిళ్ల సులోచన లు తమ కుటుంబ పెద్ద పేరిట నస్పూర్ శివారులో గల భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించుకొని, బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని, ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసీపేట మండలం పెద్దనపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతానికి చెందిన సఫియా, అబ్దుల్ బి తాము ప్రభుత్వ జిఓ 59 ప్రకారం తమ భూమి క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకొని, ప్రభుత్వ రుసుము చెల్లించామని, పట్టా మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, సుబ్బారావు పల్లి గ్రామానికి చెందిన హనుమాండ్లు తమ కుటుంబం గత 50 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిలో తాను 25 సంవత్సరాల క్రితం టేకు చెట్లు నాటి సంరక్షించానని, వాటిని తొలగించి, వ్యవసాయ సాగు చేసుకునేందుకు అనుమతులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ మాజీ సర్పంచ్ మంద అనిత తన దరఖాస్తులో తమ గ్రామంలోని ఎర్రకుంట చెరువు పై ఆధారపడి రైతులు, మత్స్యకారులు జీవించేవారని, కొంతమంది రియల్ ఎస్టేట్ వారు అక్రమంగా చెరువుకి గండి కొట్టి భూముల ఆక్రమణకు పాల్పడడంతో ఎంతో నష్టం జరుగుతుందని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి, చెరువు పునరుద్ధరించి రైతులను, మత్స్యకారులను ఆదుకోవాలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం డోంగర్ గావ్ గ్రామానికి చెందిన వైశాలి తన కుమారుడు ఇచ్చోడలోని గురుకుల బాలుర పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడని, తనని జిల్లాలోని కాసీపేట, ఇతర గురుకులాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దూట లక్ష్మణ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమికి భూ భారతి చట్టం ప్రకారం పట్టా మంజూరు చేయాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత చీఫ్‌కోచ్‌గా ధోనీ!

**ముంబై :** భారత క్రికెట్ జట్టు చీఫ్ కోచ్‌గా మహేంద్రసింగ్ ధోనీ అయితే బాగుంటుందని మాజీ క్రికెటర్ ఆకాశ్‌చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుత కోచ్ గౌతం గంభీర్ నేతృత్వంలో టీమ్‌ఇండియా మిశ్రమ ఫలితాలు సాధిస్తుందని, ధోనీ కోచ్ అయితే పరిస్థితిలో మార్పు రావచ్చని అన్నాడు. 2021 టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియాకు మెంటార్‌గా వ్యవహరించిన ధోనీ.. ఐపీఎల్‌లో చెన్నైకి సారథ్యం వహిస్తున్న కారణంగా కోచింగ్ బాధ్యతలకు దూరంగా ఉంటున్నాడని తెలిపాడు. 'టీమ్‌ఇండియాకు కోచ్‌గా పని చేసేందుకు అతను ఆసక్తితో ఉన్నట్లు అనుకోవడం లేదు. కోచింగ్ అనేది క్లిష్టమైనది. సంవత్సరంలో దాదాపు 10 నెలలు కుటుంబానికి దూరంగా గడపాల్సి ఉంటుంది. అందుకే చాలా మంది క్రికెటర్లు కోచింగ్ వైపు మొగ్గుచూపడం లేదు. దేశ క్రికెట్‌కు ఏమైనా చేయాలనుకుంటే ధోనీ కోచ్‌గా వస్తే బెటర్' అని అన్నాడు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

### విగ్రహాల ఏర్పాటు కు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి

### నిబంధనలకు లోబడి నడుచుకోవాలి

### రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

వినాయక చవితి పండుగ సందర్భంగా ఆగస్టు 27 నుండి రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల్ జోన్ పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు జరుపుకోవాల నుకునేవారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి అనుమతి పొందాలని, విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఆన్లైన్ లింక్ లో అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు, వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్ఠించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వాహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు, ఫోన్ నెంబర్లు, చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని పట్టణాలు, గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వాహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని తెలిపారు. ఎలాంటి అత్యవసర సమయంలోనైనా కమీషనరేట్ పోలీస్ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో అప్రమత్తంగా ఉంటుందని, వెంటనే డయల్ 100 కు సంప్రదించాలని తెలియజేశారు. మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొని ఉత్సవాలు నిర్వహించే వారు తప్పని సరిగా పోలీస్ శాఖ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని తెలిపారు.

# బహుజనుల సంక్షేమం కోసం పోరాడిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

బహుజనుల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తో కలిసి హాజరై, పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, బహుజనుల సంక్షేమం కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, పీడితులు ఏకమై ఎదురు తిరిగితే రాజ్యాధికారం సాధించవచ్చునని ప్రజలను చైతన్య పరచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. కుల, మత, వర్ణ విభేదాలు లేని సమాజం కోసం పోరాడేందుకు సొంత సైన్యాన్ని సిద్ధం చేసుకుని బహుజన రాజ్య స్థాపన చేశాడని తెలిపారు. సామాజిక న్యాయం కోసం, దోపిడీ వ్యవస్థ నిర్మూలన కోసం, మొగలాయిలను ఎదిరించి, బహుజన ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. మహానుభావులను ఆదర్శంగా తీసుకుని వారి ఆశయ సాధనకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. భావితరాలకు తెలిసే విధంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, వెనుకబడిన తరగతులు, గౌడ సంఘాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్నగౌడ్ పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలి

### కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

### ఘనంగా జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కొనసాగించిన పోరాట స్ఫూర్తితో ముందుకెళ్లాలని వక్తలు పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వినాయకనగర్ లో గల సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ పోరాట యోధుడు పాపన్నగౌడ్ జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అన్యాయాన్ని ఎదురించేందుకు సర్వాయి పాపన్న గౌడ్ కనబర్చిన పోరాట తెగువ ఎంతో ప్రశంసనీయమైనదని కొనియాడారు. దౌర్జన్యాలు, అణిచివేతలకు వ్యతిరేకంగా సమర శంఖం పూరించిన ధీశాలి సర్వాయి పాపన్న మహరాజ్ అని గుర్తు చేశారు. పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తితో హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన వేడుకల్లో వక్తలు మాట్లాడుతూ, రాచరిక వ్యవస్థ కొనసాగుతున్న ఆ రోజుల్లో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న ఓ సాధారణ వ్యక్తి కుల వృత్తిపై పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ అసామాన ధైర్య సాహసాలతో పోరాటం చేయడం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమని సర్వాయి పాపన్న తెగువను కొనియాడారు. నాటి మొఘల్ రాజుల దౌర్జన్యాలను ఎండగడుతూ వేలాది మందితో సైన్యాన్ని సమీకరించుకుని పన్నుల వ్యవస్థ లేని గొప్ప పరిపాలనను పాపన్న గౌడ్ అందించారని కొనియాడారు. గోల్కొండ కోటను సైతం పాలించడం సర్వాయి పాపన్న ధైర్య సాహసాలను చాటుతోందన్నారు. సర్వాయి పాపన్నగౌడ్ మార్గదర్శకత్వం ఎంతో అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నర్సయ్య, బీసీ సంఘాల నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, గీత వృత్తిదారులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025


# అలీసాగర్ రిజర్వాయర్ గేట్లు ఎత్తివేత..

## గోదావరిలోకి 600 క్యూసెక్కుల నీరు విడుదల...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు వచ్చి చేరు తుండటంతో నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండిపోయింది. ఈ వరదనీరు అలీసాగర్ రిజర్వాయర్‌లోకి ప్రవహించడంతో, జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరింది. జలాశయంలోకి నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో) పెరగడంతో అప్రమత్తమైన అధికారులు, తెల్లవారుజామున 4గంటల సమయంలో ఒక గేటును ఎత్తివేశారు.అయితే ఇన్‌ఫ్లో తగ్గక పోగా మరింత పెరగడంతో, రెండో గేటును కూడా తెరిచారు .ప్రస్తుతం రెండు గేట్ల ద్వారా 600 క్యూసెక్కుల నీటిని



దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీరంతా గోదావరి నదిలోకి వెళ్తుందని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. వరద ప్రవాహం తగ్గేంతవరకు గేట్లు తెరిచే ఉంటాయని, ఆ తర్వాత మూసి వేస్తామని అధికారులు పేర్కొన్నారు. అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు, దిగువ ప్రాంతాల



ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు కోరారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థికి జాతీయస్థాయిలో బహుమతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ జిల్లాలోని వర్ని మండలంలో గల వడ్డేపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి కె. నిశిత వురిమల్ల ఫౌండేషన్ ఖమ్మం వారి జాతీయస్థాయి కథా ప్రక్రియలో బహుమతి గెలుచుకున్నారని ప్రధానోపాధ్యాయుడు చంద్రకరణ్ రెడ్డి తెలిపారు. గత ఏప్రిల్ మాసంలో వురిమల్ల ఫౌండేషన్ వారు జాతీయస్థాయిలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కథా రచన, కవితల పోటీని నిర్వహించారు. ఈ పోటీలో దాదాపు రెండు తెలుగు రాష్ట్రాలలో నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలలోని తెలుగు విద్యార్థులు సైతం పాల్గొన్నారు. ఈ పోటీల ఫలితాలను ఆదివారం ఫౌండేషన్ అధ్యక్షుడు వురిమల్ల సునంద, సభ్యులు ప్రకటించారు. ఈ పోటీలలో వడ్డేపల్లి ఉన్నత పాఠశాలకు కథా ప్రక్రియలు మూడవ బహుమతి కె. నిశితకు లభించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ అంతర్జాతీయ బహుమతులు సాధించాలని వారు కోరారు. విద్యార్థులను తెలుగు సృజన రంగంలో నిరంతరం ప్రోత్సహిస్తూ ఇలాంటి పోటీలకు మార్గదర్శనం చేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ డి. శారద, రేణుకలను వారు అభినందించారు. బహుమతులు సాధించిన ఈ విద్యార్థులకు ఆగస్టు 24న ఖమ్మంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఈ బహుమతుల కింద నగదును, సర్టిఫికెట్ను, మెమెంటోను ఫౌండేషన్ వారు అందించి సత్కరించనున్నారు. విద్యార్థుల



ఈ అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకరాజు, శ్యాం కుమార్, మేరీ ప్రతిమ, ఇబ్రహీం, సాయిలు, సంజయ్, ప్రకాష్, విజయలక్ష్మి, అనసూయ పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులకు మెరుగైన ఉపాధి కోసం నాణ్యమైన చేప పిల్లల పెంపకం

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

మత్స్య కార్మిక కుటుంబాల ఉపాధిని మెరుగుపర్చి, వారిని ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు గాను నాణ్యమైన చేప పిల్లల పెంపకంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం సాయంత్రం మత్స్య శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. మత్స్య అభివృద్ధి పథకం కింద 2024 - 2025 సంవత్సరానికి గాను వంద శాతం సబ్సిడీపై 799 చెరువులు, రిజర్వాయర్లలో కోటి 92 లక్షల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ ఏడాది 2025 - 2026 సంవత్సరానికి గాను 967 చెరువులలో 4.5 కోట్ల చేప పిల్లలను వదలాలని నిర్దేశించిన లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల పెంపకానికి చొరవ చూపాలన్నారు. కట్ల, రహు, బంగారు తీగ రకాల చేప పిల్లలను పెంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 398 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని 24,071



కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం మత్స్య కార్మిక సంఘాల సభ్యులు అందరూ ఎన్.ఎఫ్.డీ.పీ పథకం కింద ఆన్లైన్ లో సభ్యత్వ నమోదు చేసుకునేలా చూడాలని అన్నారు. డిచ్పల్లి, అర్సపల్లి ప్రాంతాలలో నూతనంగా మంజూరైన చేపల మార్కెట్ సముదాయాల నిర్మాణాలు త్వరితగతిన చేపట్టి, పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఆంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరదతో నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి

## బిజెపి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని లక్షట్టిపేట్ మండలం కొమ్ముగూడెం గ్రామం చెరువు గండితో 200 పైగా ఎకరాల పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిజెపి నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామం రైతులతో కలిసి బీజేపీ నాయకులు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రం అందజేశారు.బిజెపి నాయకులు మాట్లాడుతూ, నాట్లు వేసిన పంటలోకి వరద నీరు రావడంతో పంటకు పూర్తిగా నష్టం వాటిల్లిందని, దీంతో రైతులు పెట్టిన పెట్టుబడి మొత్తం నష్టం జరిగిందని కలెక్టర్ కు వివరించారు. తీవ్రంగా నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం నుండి ఈ విషయం పై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ, జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నష్టం పై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమిరిశెట్టి రాజ్ కుమార్, సత్రం రమేష్, బియ్యాల సతీష్ రావు, బొప్పు కిషన్, బొక్కనపల్లి సతీష్, సిరిమల్లె వెంకటేష్, కుర్రే చక్రి, మద్ది సుమన్, రెడ్డిమల్ల అశోక్, రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 52 ఫిర్యాదులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్




ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యా లయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వ హించిన ప్రజావాణి కారర్యక్రమానికి 52 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, మెప్మా పీడీ రాజేందర్, ఏసీపీ వెంకటేశ్వర్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులకు ఘన సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

నూతనంగా జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన అప్పసు రామన్న, ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, కోశాధికారి ముక్కెర శ్రీనివాస్ లను పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సోమవారం పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి అసోసియేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు, పట్టణ పాత బస్టాండ్ వ్యాపార సంఘం అధ్యక్షుడు వడ్లకొండ కనకయ్య గౌడ్ అధ్యక్షత వహించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అసోసియేషన్ జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కోశాధికారులను శాలవాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రంగ భూమయ్య, గౌరవ అధ్యక్షుడు రాచర్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి రాచర్ల గణేష్, కోశాధికారి గడ్డం రామయ్య, కమిటీ సభ్యులు బట్టు నారాయణరెడ్డి, రంగ గురువయ్య, కేశెట్టి సత్తయ్య, ఆలయ అర్చకులు దిలీప్ శుక్ల, అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, సిహెచ్ రవి, కుటుంబ భరోసా ఇంచార్జ్ నూనె సురేష్ లు పాల్గొన్నారు.

# కుట్రతోనే మార్వాడి గో బ్యాక్ నినాదం

## సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

దేశ పౌరులందరికీ దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వ్యాపారం చేసుకునే హక్కు ఉందని, మార్వాడి గో బ్యాక్ నినాదం వెనుక ఏదో కుట్ర దాగి ఉందని, ఈ నినాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేష్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కుట్రపూరితమైన మార్వాడి గో బ్యాక్ నినాదంలో ప్రజలు, యువకులు, విద్యార్థులు, భాగస్వాములై నష్టపోవద్దని సూచించారు. తెలంగాణ ప్రాంతం గంగా, జమున తెహజిబ్ కు ప్రతీక అని, ఇక్కడ కుల, మత, ప్రాంతం అనే వైరుధ్యాలు, వైషమ్యాలు లేవన్నారు. ప్రతి ఒక్కరిని అక్కున చేర్చుకొని, ఆదరించిన గొప్ప సంస్కృతి చరిత్ర కలిగిన నేల తెలంగాణ అని తెలిపారు. మార్వాడి గో బ్యాక్ అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు.

# యుద్ధ ప్రాతిపదికన ఎర్రగుంట చెరువును పునరుద్ధరించాలి

## రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామ ఎర్రగుంట చెరువును యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమారి దీపక్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ, కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు ఆరు దశాబ్దాల పూర్వం నుండి ఎర్రగుంట చెరువు ఉండేదని, ఈ చెరువు కింద దాదాపు 60 ఎకరాలకు పైగా పొలాలు సాగు చేస్తుండగా, మత్స్యకారులు చేపలు పెంచుకొని ఉపాధి పొందేవారని, మేతకు వెళ్లిన పశువులు, మేకలకు నీరు, పచ్చిక గడ్డి చెరువు నుండి లభిస్తూ ఉండేవని వివరించారు. చెరువు కట్ట వెంట 20, 30 సంవత్సరాల తాటి చెట్లు ఉండి గీత కార్మికులు కల్లు గోసుకొని, ఉపాధి పొందేవారని తెలిపారు. అటువంటి చెట్లను కూకటి వేళ్లతో సహా తొలగించారన్నారు. ఇటువంటి చరిత్ర కలిగిన చెరువును తిరుమల హిల్స్ రియల్ ఎస్టేట్ యజమాన్యం 2020-21లో కరోనా కాలాన్ని ఆసరా చేసుకొని, మత్తడిని జెసిబి లతో కూల్చి, గండి కొట్టడమే కాకుండా చెరువు కట్టను పూర్తిగా ధ్వంసం చేసి, భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. మత్స్యకారులు, గీత కార్మికులు, గ్రామ రైతులు రెవెన్యూ, ఇరిగేషన్ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు స్పందించలేదని, కనీసం ధ్వంసమైన చెరువును పరిశీలించిన దాఖలాలు సైతం లేవని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే ఏకంగా డిఎంఎఫ్టి నిధులతో తిరుమల హిల్స్ వెంచర్ కు రోడ్డు సైతం వేయించారని, ఈ వేంచర్లో మాజీ ఎమ్మెల్యేకు ఇల్లు సైతం కలదన్నారు. వెంచర్ వ్యాపారి చెరువు విషయంలో మాట్లాడిన అందరిని డబ్బులతో ప్రలోగపెట్టి, కొనుగోలు చేశారని ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని, అధికారులు వెంచర్ వ్యాపారికి లొంగిపోయారని, అందుకే ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడం అనేది వారి లొంగుబాటుకు నిదర్శనమని తెలిపారు .ఎర్ర చెరువు మత్తడి ధ్వంసం, కట్ట ధ్వంసం, భూమి కబ్జా విషయాలపై సమగ్ర విచారణ జరిపి, చెరువు ధ్వంసానికి, చెరువు భూమి కబ్జాకు పాల్పడుతున్న వారిపై, వారికి సహకరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాలకు సంబంధిత అధికారులే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు, కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు ఠాకూర్ మణి రామ్ సింగ్, ఎండి చాంద్ పాషా, గోగర్ల శంకర్, అంబాల మహేందర్, గొడిసెల లక్ష్మి, దుగుట రాజ్ కుమార్, చొప్పదండి తిరుపతి లు పాల్గొన్నారు.

# కేజీ కేఎస్ పోరాట ఫలితమే ట్యాంక్ బండ్ పై సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ శంకుస్థాపన

## సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసిన కేజీ కేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాన వెంకన్న, గౌను వెంకన్న



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం పోరాట ఫలితమే హైదరాబాదు నడిబొడ్డున ఉన్న ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ శంకుస్థాపన జరిగిందని కల్లుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి గౌని వెంకన్న అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని పేరుమాండ్ల జగన్నాథం భవన్ లో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాపన్న సెంటర్లోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి సంఘం నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పోరాటం వృధా కాలేదు విజయం సాధించామని అన్నారు. 2016 లో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో నాలుగు గోడల మధ్య ఉన్న పాపన్నను రాష్ట్రం నలు దిక్కుల ప్రచారం చేసిన బస్సు యాత్ర కిలాషాపురం నుండి గోల్కొండ కోటకు జైత్రయాత్ర చేశామని నాడు ప్రధాన డిమాండ్ పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని ట్యాంకుబండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్న తపన నేటికీ నెరవేర్చుకున్నామని తెలిపారు.ట్యాంకు బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం భూమి పూజ చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కలుగీత కార్మిక సంఘం మానుకోట జిల్లా కమిటీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని తెలిపారు.గత అనేక సంవత్సరాలుగా సంఘం ఆధ్వర్యంలో పాపన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని, ట్యాంక్ బండ్ పైన విగ్రహం పెట్టాలని ఆందోళన పోరాటాలు నిర్వహించామని ఖిలాషాపురం నుండి గోల్కొండ కోటకు బస్సు యాత్ర నిర్వహించామని ఫలితంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జయంతి, వర్ధంతి అధికారికంగా నిర్వహించారని అన్నారు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేయడం ఇది మన అందరి పోరాట విజయం అని అన్నారు.ఇక పాపన్న స్ఫూర్తితో మనమంతా కష్టజీవుల రాజ్యం కోసం పోరాడుదాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గునిగంటి మోహన్, మొగుళ్ళ గాని యాకన్న, డొనెకిని రామన్న, రావుల రాజు, విక్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
మంగళవారం,
19-08-2025



# జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు పూర్తి

### రాష్ట్ర స్థాయికి ఎంపికైన వారి జాబితా ఖరారు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



నిజామాబాద్ బాడ్మింటన్ అసోసియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల ప్రక్రియ పూర్తయింది. ఈ ఎంపికలు మోపాల్ లోని ఫిట్నెస్ క్లబ్ లో నిర్వహించారు. జిల్లా సెలెక్షన్ టోర్నమెంట్ వివిధ విభాగాల్లో ఈ క్రింద క్రీడాకారులు విజయం సాధించారు. వీరు త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించారని అధ్యక్షుడు కర్నాటి వాసు, సెక్రటరీ కే. వి. కిరణ్ కుమార్ వెల్లడించారు.

### విజేతల వివరాలు

అండర్ 15 బాలుర
సింగిల్స్ విన్నర్ గా కె. కార్తికేయ రాథోడ్,
రన్నర్ గా ఎన్. సహర్ష్. డబుల్స్ విన్నర్ గా ఎం. వాస్తవు, జే. ఆదాము.
రన్నర్స్ గా వి. నిహాలు, హవీష్. మిక్స్డ్ డబుల్స్
విన్నర్స్ గా అవిక గోఎంక, మిథున్. రన్నర్స్ గా గజవాడ బృంద, నిహాలు. బాలికల సింగిల్స్
విన్నర్ గా అనుముల శ్రీవైభవి, రన్నర్ గా కుందారం సింధు.
డబుల్స్ విన్నర్స్ గా నందాల వేదాశ్రీ, కుందారం సింధు.
రన్నర్స్ గా గజవాడ బృంద, అవిక గోఎంక.
అండర్ 13 బాలుర విభాగంలో సింగిల్స్
విన్నర్ గా జే. ఆదాము,
రన్నర్ గా జి. జ్ఞానేశ్వర్. డబుల్స్ విన్నర్స్ గా జే. ఆదాము, జి. జ్ఞానేశ్వర్.
రన్నర్స్ గా అర్జున్, యశార్జిత్. బాలికల సింగిల్స్ విన్నర్ గా అనుముల శ్రీవైభవి,
రన్నర్ గా కుందారం సింధు.
డబుల్స్ విన్నర్స్ గా నందాల వేదాశ్రీ, కుందారం సింధు.
అండర్ 11 బాలురు
సింగిల్స్ విన్నర్ గా నుగూరి శ్రియాన్, రన్నర్ గా సిరుష్ హవీష్. డబుల్స్
విన్నర్స్ గా ఆరే. ప్రణవ్ సింహా, నుగూరి శ్రియాన్,
రన్నర్స్ గా జి. కృష్ణ, ఎం. ప్రయాణష్ సిద్ధార్థ్. బాలికలు సింగిల్స్
విన్నర్ గా నందాల నయనశ్రీ, రన్నర్ గా శ్రీకా బూర్జీ.

## మున్సిపల్ కార్పొరేషన్ విఆర్ఎలను వేధింపులకుగురి చేస్తే సహించేది లేదు

### మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు సబ్బని లత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విధులు నిర్వహిస్తున్న విఆర్ఎ లను వేధింపులకు గురి చేస్తే సహించేది లేదని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత హెచ్చరించారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన అనంతరం సుభాష్ నగర్ లో గల బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సబ్బని లత మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలకు కేటాయించడం జరిగిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో వివిధ సెక్షన్ల లో 60 మంది వీఆర్ఏ లు విధులు నిర్వహిస్తున్న వారిలో 14 మంది మహిళా విఆర్ఎలు గత రెండు సంవత్సరాలుగా ఇంజినీరింగ్ సెక్షన్ గార్డెన్స్ లో విధులు నిర్వహిస్తున్నవారిని, అక్కడ గార్డెన్స్ లో విధులను ఖాళిగా ఉంచి 14మందిని శానిటేషన్ సెక్షన్ లోకి ఎందుకు బదిలీ చేశారని ప్రశ్నించారు. 14 మంది వీఆర్ఏ లను యధాస్థానంలో నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, మున్సిపల్ వీఆర్ఏ లు, ఎస్. మంజుల, దేవమ్మ, నర్సు బాయి, సులేఖ, సాయిలు, మిగతా మహిళా కార్మికులు పాల్గొన్నారు.

## ఎడపల్లి మండలంలో కురుస్తున్న వర్షాలు 84ఎంఎం వర్షపాతం నమోదు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఎడపల్లి మండలంలో ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు నిండిపోయాయి.తహసీల్దార్ దత్తాత్రి తెలిపిన వివరాల ప్రకారం,మండలంలో 84.2 మి.మీ. వర్షపాతం నమోదైందని, ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా మంగళ్పహాడ్ గ్రామంలో రెండు ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని,బాధిత కుటుంబాలను రెవెన్యూ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారని ఆయన పేర్కొన్నారు.వర్షాల వల్ల ఏవైనా సమస్యలు ఎదురైతే రెవెన్యూ అధికారులను సంప్రదించాలని తహసీల్దార్ కోరారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని,నీటి ప్రవాహాలు ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

# భారీ వర్షంతో జనజీవనం అతలాకుతలం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి/మందమర్రి రూరల్:-

శుక్రవారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షంతో పట్టణంలోని పట్టణం, మండలంలోని జనజీవనం అతలాకుతులమైంది. ప్రజల ఆవాసాలు, కాలనీలు, రహదారులు అన్ని చెరువును తలపించేలా ఉన్నాయి. పలు ప్రాంతాల్లో భారీగా వరద నీరు, డ్రైనేజీ నీరు సమీపంలోకి ఇళ్లల్లోకి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. పట్టణ, మండలంలోని పలు కాలువలు వాగులు పొంగి పొర్లుతూ సమీప నివాసాల్లోకి భారీగా వరద నీరు చేరింది. దీంతో పలు ఇల్లులు భారీ వర్షానికి నేల మట్టమయ్యాయి. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ యంత్రాంగం పర్యటించి, సహాయక చర్యలు చేపట్టారు. మందమర్రి నుండి ఆవడం గ్రామానికి వెళ్లే రహదారిలో తుర్కపల్లి వద్ద వాగు పొంగి ప్రవహించింది. అదేవిధంగా రసూల్ పల్లె నుండి ఆదిల్ పేట్ కు వెళ్లే రహదారిలోని దొమ్మరి వాగు ప్రాజెక్టు మత్తడి పొంగి పారింది. మందమర్రి నుండి



రామకృష్ణాపూర్ కు వెళ్లే రహదారిలో రామకృష్ణాపూర్ ఆర్కే 1 వద్ద ఉన్న సింగరేణి రైల్వే అండర్ పాస్ వంతెన వరద నీటితో నిండిపోయింది. దీంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. భారీ వర్షాలతో ఏరియాలోని సింగరేణి ఉపరితల గనులలో బొగ్గు ఉత్పత్తికి, ఓబి వెలతీతకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని సారంగపల్లి, శంకర్ పల్లి, చిర్రకుంట గ్రామాలను మండల ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్,



మండల పంచాయతీ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వరద నీటిలో ఇళ్లలోకి వచ్చిన నీటిని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాలతో చిన్నచిన్న కల్వర్టులు ఉన్న ప్రాంతాలలో, వాగులు పొంగిపొర్లుతున్నప్పుడు ప్రజలు రాకపోకలు చేయకుండా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఎడపల్లిలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో సర్దార్ సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను గౌడ సంఘం నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు నటరాజ్ గౌడ్ మాట్లాడుతూ... అసమానతలు, దోపిడీ వ్యవస్థలపై పోరాడిన శ్రామిక బహుజన గెరిల్లా యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఆయన తెలంగాణ బహుజన స్వతంత్ర స్వప్నికుడని అన్నారు. పాపన్న తెలంగాణ ప్రాంతానికి అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ, బహుజన నాయకుడైన పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మల్లగౌడ్, ఎల్లా గౌడ్, పుట్ట అశోక్, రమణ గౌడ్,దయానంద్,రవిగౌడ్, ప్రభాకర్ గౌడ్, పుట్ట నర్సగౌడ్, నాగగౌడ్, కళ్యాణ్, ఆర్. స్వామి,లక్ష్మి నర్సగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్‌కప్ టోర్నీకి ప్రశాంత్

పారా సిట్టింగ్ వాలీబాల్ వరల్డ్‌కప్‌లో బరిలోకి దిగే భారత జట్టుకు తెలంగాణకు చెందిన గాడిపల్లి ప్రశాంత్ ఎంపికయ్యాడు. అమెరికాలోని ఇండియానాలో అక్టోబర్ 8 నుంచి 18వ తేదీ వరకు జరిగే టోర్నీ కోసం 14 మందితో సోమవారం ఎంపిక చేసిన జట్టులో ప్రశాంత్ చోటు దక్కించుకున్నాడు. ఈ ప్రతిష్టాత్మక టోర్నీకి వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామ వాసి అయిన ప్రశాంత్ రెండోసారి ఎంపికయ్యాడు. పుట్టుకతోనే దివ్యాంగుడైన ప్రశాంత్ ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు.

## కందకుర్తి పుష్కర ఘాట్‌ను సందర్శించిన సిపిసాయి చైతన్య..



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్

మహారాష్ట్ర ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరదల నేపథ్యంలో, నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సోమవారం కందకుర్తి గోదావరి బ్రిడ్జి, పుష్కర ఘాట్‌లను సందర్శించారు. బోధన్ డివిజన్‌లోని రెంజల్ మండలం కందకుర్తి గ్రామం వద్ద ఆయన స్వయంగా వరద పరిస్థితిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... నిజాంసాగర్ కాలువ నుంచి వస్తున్న భారీ వరద ప్రవాహం కందకుర్తి బ్రిడ్జిని తాకుతోందని, పుష్కర ఘాట్ వద్ద కూడా వరద ఎక్కువగా ఉందని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులు కూడా అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున ప్రజలు ఎవరూ కూడా నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో రెంజల్ పోలీస్ స్టేషన్‌ను, డయల్ 100ను లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659700ను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ పర్యవేక్షణలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, రెంజల్ ఎస్సై కె. చంద్రమోహన్, మండల వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్, ఏఈఓ గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బండ వర్ణాల వారికి ఆరాధ్య దైవం సర్వాయి పాపన్న గౌడ్

### యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



స్వరాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్ గౌడ్ మాట్లాడుతూ మొగలుల అరాచకాలను, దోపిడీలను చూసి చలించి పోయి మొఘల్ సామ్రాజ్యాన్ని నేలమట్టం చేసి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడి తెలంగాణ శివాజీగా పేరు గాంచిన గొప్ప పాలకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతి నాయకుడు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అద్నాన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ గౌడ్, ఆకాశ్ రెడ్డి, రాజు గౌడ్, ఇర్ఫాన్, ముదాస్సేర్, బింగి శుభం, కల్పోల్ వంశీ, విష్ణు, గడ్కోలే సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడలతోపాటు చదువుల్లోనూ రాణించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

విద్యార్థులు చదువులో రాణించడానికి క్రీడల్లో నైపుణ్యం కూడా దోహదపడుతుందని, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు లోను కాకుండా విద్యార్థులు యువత ఆటలలో చదువులో సవ్యసాచులుగా రాణించాలని డి సి ఈ బి సెక్రటరీ బి. సీతయ్య అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారంగాపూర్ ను సందర్శించిన ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాల క్రీడా విభాగానికి రెండు ఫుట్బాల్లు, రెండు వాలీబాల్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మేధావులు సమర్థులైన ఉపాధ్యాయులు, క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్ ల్యాబ్లు ఐఎఫ్పి ఇలాంటి అధునాతన సదుపాయాలు ఉన్నాయని విద్యార్థులు



వనరులను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ, ఉపాధ్యాయులు గోపాల్, రాధాకృష్ణ, సాగర్, డాక్టర్ గంగాధర్, ఘనపురం దేవేందర్, సుజాత, శ్రీలత, అనిత, స్వరూప, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణం రాజు, విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల పక్షాన డిసిఈబి సెక్రెటరీ సీతయ్యను సత్కరించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
19-08-2025



# "దొంగ ఎవరో మీరే తేల్చండి!"

- సీఎంసీ చైర్మన్ షణ్ముఖ మహాలింగం
- డైరెక్టర్ అజ్జ, మంత్రి సుమంత్ తొలగింపు
- కొత్త బృందంతో ఆస్పత్రి నిర్వహణ
- రూ.1.80 కోట్లు విలువైన సామాగ్రి రాలేదు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్

డిచ్పల్లి సీఎంసీ మెడికల్ కాలేజ్‌లో నెలకొన్న వివాదంపై చైర్మన్ షణ్ముఖ మహాలింగం బాంబు పేల్చారు. సోమవారం నిజామాబాద్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయను గత నాలుగు నెలలుగా కాలేజీ, ఆస్పత్రిలో జరిగిన అవినీతి, అక్రమాల పలు వివరాలను బయటపెట్టారు.

## ఏప్రిల్‌లో ప్రవేశం.. మేలో గందరగోళం

డాక్టర్ అజ్జా శ్రీనివాస్ 200 మంది వైద్యుల నెట్‌వర్క్ ఉందంటూ 30 మందిని నియమించారని మహాలింగం ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌లో ఉద్యోగి అయిన డాక్టర్ మంత్రి సుమంత్ సహా పలువురు అనర్హులే. విధులకు రాకపోయినా హాజరు రిజిస్టర్లో సంతకాలు చేసేవారు. దీంతో రోగులు ఆసుపత్రికి రావడమే తగ్గిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.




## చెక్కులు ఇచ్చి ఆపేసిన డైరెక్టర్

అజ్జా శ్రీనివాస్‌కు డైరెక్టర్ పదవి ఇచ్చి రూ.5 కోట్ల చెక్కులు ఇచ్చామని, కానీ వాటి డ్రాను ఆయనే అడ్డుకున్నారని మహాలింగం ఆరోపించారు. వైద్య పరికరాల పేరుతో రూ.92 లక్షల విలువైన పాత సామాగ్రి కొనుగోలు చేసి... రూ.72 లక్షల సామాగ్రి ఇంకా రాలేదని, లీగల్ నోటీసులు వచ్చాయని వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగి మోసం

మంత్రి సుమంత్ ప్రభుత్వ సేవలోనే ఉన్నప్పటికీ, సీఎంసీ ఫ్యాకల్టీగా చేరారని మహాలింగం వెల్లడించారు. సరైన రిలీవ్ ఆర్డర్, అర్హత సర్టిఫికెట్లు లేకపోవడంతో జూన్ 10న ఆయనను, అజ్జ శ్రీనివాస్‌ను తొలగించామని తెలిపారు.

## "చావనైనా వెళ్ళను!"

"నన్నెవ్వరూ బయటకు పంపలేరు. రూపాయి డబ్బు వసూలు చేయలేదు. అర్హత లేని వారిని తొలగించాం. ప్రజలకు న్యాయం జరిగేలా పూర్తి వివరాలు ప్రచురించండి" అని షణ్ముఖ మహాలింగం విలేకరులను అభ్యర్థించారు.

# కేసీఆర్ చేసిన చట్టం బీసీలకు శాపం

(మొదటి పేజీ తరువాయి)..



దేశానికి అందించిందని చెప్పారు. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ దేశ సమగ్రత కోసం కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించారని తెలిపారు. ఆ సందర్భంగా కులగణన చేసి తీరుతామని తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారనీ, గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమేనని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా తెలంగాణలో తాము కుల గణన చేసి చూపించామంటూ చెప్పారు. పక్కా ప్రణాళిక ప్రకారం శాస్త్రీయంగా దాన్ని పూర్తి చేశామని ధీమా వ్యక్తం చేశారు. కులగణన ద్వారా బహుజనుల సంఖ్య 56.33 శాతంగా ఉందంటూ తేల్చామన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధితోపాటు రాజకీయాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రెండు వేర్వేరు చట్టాలు చేసి కేంద్రానికి పంపామని గుర్తు చేశారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే ఆయనపైనే చూపాలనీ, అంతేగానీ ఆయన సిద్ధాంతాలపై చూపొద్దంటూ కేంద్రంలోని మోడీ సర్కారుకు హితవు పలికారు. కార్యక్రమంలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారుడు కే.కేశవరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద, బీసీ కార్పొరేషన్ చైర్మెన్ శ్రీకాంత్ గౌడ్, వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ ముత్తినేని వీరయ్యతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో గురుకులాల ఆర్‌సిఓ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గురుకులలకు సంబంధించిన ఆర్ సి ఓ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో పిడిఎస్ యూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో మూడు జిల్లాలకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ఆర్ సి ఓ కార్యాలయాలు రూరల్ ప్రాంతంలో గురుకుల పాఠశాలల, కళాశాలల ప్రాంగణంలో ఉన్నాయని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పనుల నిమిత్తం కార్యాలయానికి వస్తే లోపలికి స్కూల్ వర్కింగ్ ఆవర్ లో పోనివ్వడం లేదని, గేట్ల వద్దే పడిగాపులు పడుతూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సిబ్బంది కూడా ఉంటున్నారో లేదో తెలియని పరిస్థితి ఉందన్నారు. కావున జిల్లా సెంటర్ లో అందరికి అందుబాటులో కార్యాలయాలు ఉండాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వానికి లేఖ రాసి ఏర్పాటుకు కృషి చేస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు మనోజ్, సాయికిరణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లో మండలస్థాయి టీఎల్ఎం మేళా...




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ జెడ్పీ హైస్కూల్‌లో సోమవారం మండల స్థాయి టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు కోల్పోయిన విద్యార్థుల కోసం ఫౌండేషన్ లిట్రసీ అండ్ న్యూమరసీ కార్యక్రమంలో భాగంగా ఈ మేళాను నిర్వహించారు.ఈసందర్భంగా మండల విద్యాధికారి గాలప్ప హాజరై,మేళాను ప్రారంభించారు. ఈ మేళాలో ప్రదర్శించిన బోధనోపకరణాలను పరిశీలించి,వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులలో 90 శాతం మంది నిరుపేద కుటుంబాలకు చెందినవారేనని, వారి తల్లిదండ్రులు వ్యవసాయ పనులు, కూలీ పనుల్లో నిమగ్నమై పిల్లల చదువులపై దృష్టి పెట్టలేకపో తున్నారని చెప్పారు.ఈ పరిస్థితుల్లో విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచడానికి టిఎల్ఎం చాలా ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు ఆసక్తిగా నేర్చుకోవడానికి, ఉపాధ్యాయులు బోధనలో కొత్త పద్ధతులు ఉపయోగించడానికి టిఎల్ఎం ఎంతో తోడ్పడుతుందని వివరించారు. ఈ మేళాలో ఉపాధ్యాయులు తయారు చేసిన బోధనోపకరణాలను ఆయన ప్రశంసించారు. వీటిని ఉపయోగించి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, తద్వారా విద్యార్థుల అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కొత్త విధానంలో, ఉపాధ్యాయులు తొలుత 45 నిమిషాల పాటు పాఠాన్ని బోధించి,ఆ తర్వాత మరో 45 నిమిషాలు ఆ పాఠానికి సంబంధించిన బోధన సామగ్రిని ఉపయోగించి విద్యార్థులకు ప్రాక్టీస్ చేయిస్తారని తెలిపారు. ఉపాధ్యాయుల కొరత ఉన్నప్పటికీ, ఈ టిఎల్ఎం విధానం బహుళ తరగతులను నిర్వహించడానికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఇది విద్యార్థులు వేగంగా నేర్చుకోవడానికి సహాయపడుతుందని పరిశీలకులు కూడా చెబుతున్నారని ఆయన వెల్లడించారు.విద్యార్థుల్లో ఆసక్తిని పెంచడానికి తరగతి గదుల్లో ఆకర్షణీయమైన బొమ్మలు, చార్టులు, పెయింటింగ్‌లు వేయిస్తున్నామని, వీటికి తోడు పెద్ద సంఖ్యలో టిఎల్ఎం కూడా అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు. అనంతరం రెండు ఉత్తమ ప్రదర్శనలు ఎంపిక చేసి ప్రశంశ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎడపల్లి, ఏఆర్పీ క్యాంప్, జాన్కంపేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరహరి, సురేందర్, జోన్స్, పిఆర్టియూ నాయకులు గోవర్ధన్, శ్రీనివాసరావు, బాలేష్, జిల్లా ఉపాధ్యక్షులు రామారావు,అసోసియేట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, తదితరులు పాల్గొన్నారు.

# యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్‌లో జిల్లా క్రీడాకారులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్







తెలంగాణ రాష్ట్ర స్థాయి యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్షిప్ పోటీలలో నిజామాబాద్ జిల్లా క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు లింగయ్య, గంగాధర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర కబడ్డి అసోసియేషన్ సహాకారంతో యువ ప్రో కబడ్డీ లీగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. జిల్లాకు చెందిన కబడ్డీ కోచ్ మీసాల ప్రశాంత్ శాతవాహన సైనిక్ జట్టుకు కోచ్ గా, అదేవిధంగా జిల్లాకు చెందిన యువ క్రీడాకారులు కుంట శుశాంక్ బాసర విద్యుత్తు జట్టుకు కెప్టెన్‌గా, శ్రీనాథ్, శ్రీనివాస్, మల్లేష్ , అనిల్, సురేశ్ వివిధ జట్లకు ఎంపిక అయ్యారని తెలిపారు. వీరు ఈనెల 19 నుంచి క్యాంప్ లో పాల్గొని 28 నుంచి సెప్టెంబర్ 5 వరకు జరిగే టోర్నమెంట్ లో పాల్గొంటారు. ఈ టోర్నమెంట్ లో జిల్లా క్రీడాకారులు ఉత్తమ క్రీడాకారులుగా ప్రతిభ కనబరచి జిల్లాకు పేరు తేవాలని అని లింగయ్య, గంగాధర్ రెడ్డి ఆకాంక్షించారు. జిల్లా కబడ్డీ కోచ్, 6 గురు క్రీడాకారులు ఎంపిక కావడం పట్ల జిల్లా కబడ్డీ సంఘం కోశాధికారి సురేందర్, సాయి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ లు శ్రవణ్ రెడ్డి, నరసయ్య, గంగారెడ్డి, సంయుక్త కార్యదర్శులు రాజకుమార్, రాజేందర్, శ్రీనివాస్, హైదర్ ఆలీ, అనురాధ, గంగాధర్, హరి చరణ్, గంగాధర్, శ్రీనివాస్, సంతోష్, జ్యోతి, పలువురు సీనియర్ క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.




# మంజీరాను పరిశీలించిన అధికారులు..

## పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

## తహసీల్దార్ విట్ఠల్...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



భారీ వర్షాలతో చెరువులు వాగులు పొంగిపొర్లుతున్నాయి. నీటి ప్రవాహాలను అధికారులు ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నారు. బోధన్ మండల సరిహద్దు లనుంచి మంజీరా నదికి నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలను వేరు చేస్తూ మంజీరా ప్రవహిస్తుంది. బోధన్ మండలం ఖండ్ గాం వద్ద మంజీరా నది పై ఉన్న వంతెనను తహసీల్దార్ విట్ఠల్, ఎంపిడిఓ మధుకర్, ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి పరిశీలించారు.నీటి ఉధృతిని పరిశీలించారు.నది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు మంజీరా పరివాహక ప్రాంతంలోకి గొర్రెల కాపరులు, పశువుల కాపర్లు,చేపలు పట్టేవాళ్లు, రైతులు మంజీరా పరివాహంలోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో రెవెన్యూ పోలీసు శాఖల వారికి సమాచారం అందించాలని, లేదా 100 డైల్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# రాష్ట్ర కాంగ్రెస్ అసమర్థపాలన

(మొదటి పేజీ తరువాయి)..

తెలంగాణ ఆటో పైలెట్ మోడ్‌లో ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి కేన్స్ తరలింపుపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ స్వయం విధ్వంసక మోడ్‌లోకి వెళ్లిందని ఆరోపించారు. తాము తెచ్చిన బ్రాండ్ హైదరాబాద్, బ్రాండ్ తెలంగాణ ఇమేజ్‌ను నిలబెట్టుకోలేదనీ, కమిషన్ల మీదే తప్ప పరిశ్రమలను కాపాడుకోవడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శ్రద్ధ లేదని తప్పుపట్టారు. రాష్ట్రాభివృద్ధి, ఉద్యోగాల కల్పన గాలికొదిలేసిన రేవంత్ రెడ్డి తన సీఎం పదవి కాపాడుకోవడానికి ఢిల్లీ పెద్దలకు తెలంగాణను తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీఎస్-ఐపాస్ వంటి విప్లవాత్మక విధానాలతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రపంచస్థాయి కంపెనీలను ఆకర్షించిందని గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో కేన్స్ టెక్నాలజీ సంస్థ గుజరాత్‌కు తరలిపోవడం ఒక హెచ్చరిక మాత్రమేననీ, ఇప్పటికైనా రేవంత్ సర్కార్ కళ్లు తెరవకపోతే మరిన్ని సంస్థలు తరలిపోయే ప్రమాదముందని హెచ్చరించారు. పారిశ్రామిక ప్రగతిపై దృష్టి సారించాలని సూచించారు.

# రథయాత్రలో విషాదం

(మొదటి పేజీ తరువాయి)..



ఆ కేబుల్ వైర్ తునక లేకపోయివుంటే.. రథాన్ని లాగుతుండగా పైన విద్యుత్తు తీగలు రథానికి అడ్డుగా ఉన్నాయని గుర్తించారు. ఆ వైర్లను కర్రతో పైకి లేపడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో విద్యుత్తు తీగ నుంచి కిందకు వేలాడుతున్న ఒక కేబుల్ వైరు ముక్క ఇనుప రథానికి తగిలింది. ఆ ముక్కలోని కాపర్ వైరు.. అటు 11కేవీ హైటెన్షన్ వైరుకు, ఇటు రథానికి తగలడంతో విద్యుదాఘాతం సంభవించింది. రథాన్ని లాగుతున్న తొమ్మిది మంది దూరంగా ఎగిరిపడ్డారు. వారిలో కృష్ణ యాదవ్ (21), సురేశ్ యాదవ్ (34), శ్రీకాంత్ రెడ్డి (35), రుద్ర వికాస్ (39), రాజేంద్ర రెడ్డి (45) విద్యుదాఘాతంతో మృతిచెందారు. మహేశ్, రవీందర్ యాదవ్, గణేశ్, శ్రీనివాసకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స కోసం వేర్వేరు ఆస్పత్రలకు తరలించారు. వీరిలో మహేశ్‌కు చికిత్స చేసి ఇంటికి పంపించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుల్లో కృష్ణ అవివాహితుడు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గాంధీకి చేరుకొని మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు. గాయపడ్డవారికి చికిత్స ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరగడంతోనే ప్రమాదం జరిగినట్లు అధికారులు చెబుతున్నారని, కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని వెల్లడించారు. నివేదిక వచ్చాక బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రేటర్ పరిధిలో విద్యుత్తు తీగలపై కేబుల్ వైర్లు లేకండా చూసేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ప్రకటించారు. ఘటన జరిగిన కొద్దిసేపటికే సౌత్ డిస్కం సీఎండీ ముషారఫ్ ఫరూఖ్ అలీ ప్రమాదస్థలికి రాగా ఆయన్ను మృతుల కుటుంబసభ్యులు, స్థానికులు చుట్టుముట్టారు. విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఫలితంగా రామాంతపూర్, ఉప్పల్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల పరిహారంతో పాటు.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని... నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీఎండీ హామీ ఇచ్చారు. వినాయక చవితి, దసరా ఉత్సవాల వరకు వైర్లపై వేలాడుతున్న ఇంటర్నెట్, కేబుల్ తీగలను సరిచేస్తామని చెప్పారు. ప్రమాద ఘటనపై నివేదిక ఇవ్వాలని హబ్సిగూడ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ ప్రతిమ షోమ్‌ను ఆదేశించారు. గోకుల్‌నగర్ ఘటనలో ఐదుగురి మృతిపట్ల టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా, శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా చేపట్టిన ఊరేగింపులో విద్యుత్తు షాక్‌తో ఐదుగురు ప్రాణాలుకోల్పోవడం బాధాకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్‌చేశారు. ఈ ఘటనంలో మృతిచెందిన వారి కుటుంబాలకు కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడి ఆస్పత్రుల్లో చేరినవారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాక్షించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

PRINTED, PUBLISHED & OWNED BY MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. APTEL/2007/22828 CELL: 9705506999